RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు          చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

శనివారం14 జూన్2025తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి40 పేజీలు08 శనివారం26 జూలై 2025

## ప్రధానిగా మోదీ అరుదైన రికార్డ్.



ప్రజా గొంతుక డెస్క్ రాజకీయాల్లో ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన ఘనత సాధించారు. చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. జూలై 25, 2025 నాటికి ఎక్కువ కాలం భారత ప్రధానిగా ( 4,078 రోజులు) పనిచేసిన రెండో వ్యక్తిగా ఆయన నిలిచారు.గతంలో 1964 నుంచి 1977 మధ్య నిరంతరాయంగా దేశాన్ని అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా దివంగత ఇందిరా గాంధీ పేరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన తొలి వ్యక్తిగా దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నిలవగా, ఆయన తర్వాత ప్రస్తుతం ప్రధాని మోదీ రెండో స్థానంలో నిలిచారు.



## శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అరాచకాలు మొదలయ్యాని, దారుణాలు చూడాల్సి వస్తోందంటూ మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు వరకు అరచేతిలో వైకుంఠం చూపి తీరా అందళం ఎక్కిన తర్వాత ప్రజలను, రాష్ట్రాన్ని అంధకారంలో పడేసేలా ఈ ప్రభుత్వ చర్యలు ఉన్నాయని మండిపడ్డారు.శతాబ్ధం మొత్తంలో జరిగిన అతిపెద్ద మోసం ఏదైనా ఉంటే అది 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోనే అని చురకలంటించారు. వాళ్ల మేనిఫెస్టో అంతా కూడా అబద్ధాలే ఉన్నాయని, వాటిలో పేర్కొన్న ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ధ్వజమెత్తారు కేటీఆర్. కాంగ్రెస్, రేవంత్‌ల అరాచక పాలన నుంచి, దారుణాల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడగలితే వ్యక్తి కేసీఆర్ ఒక్కరేనని పేర్కొన్నారు



## హైడ్రా కమిషనర్ సీరియస్ వార్నింగ్

ప్రజా గొంతుక డెస్క్ మణికొండ మున్సిపాలిటీలోని ముష్కిన్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో వేసిన మట్టిని వెంటనే తొలగించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశించారు.ఆగస్టు నెలాఖరుకు చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో వేసిన మట్టితో పాటు.. పైభాగంలో వేసిన బండ్‌ను తొలగించాలని.. లేని పక్షంలో బాధ్యులపై క్రిమినల్ కేసులు పెడతామని ఆయన ఈ సందర్భంగా తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

## 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నా

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు తాను కూడా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు  వెల్లడించారు. కుప్పం నియోజకవర్గంలో 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు.పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబసభ్యులు కూడా భాగస్వాములు అవుతారని తెలిపారు



## హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్ అరెస్ట్

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిధుల గోల్ మాల్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ2 నిందితుడిగా ఉన్న హెచ్?సీఏ సెక్రటరీ దేవరాజ్ అరెస్ట్ అయ్యాడు.పరారీలో ఉన్న దేవరాజ్?ను శుక్రవారం (జూలై 25) తమిళనాడులో అదుపులోకి తీసుకున్నారు సీఐడీ పోలీసులు. అనంతరం నిందితుడు దేవరాజ్?ను మల్కాజిగిరి కోర్టులో ప్రవేశపెట్టారు.







## రేవంత్‌కు రామచందర్ మద్దతు

ప్రజా గొంతుక డెస్క్ దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని.. అలాగే తెలగు వారికి సరైన గౌరవం దక్కుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను ఈ మాటలు ఇండియా కూటమి తరుపున కాదని.. తెలంగాణ ప్రజల తరుపున మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు.అయితే.. సీఎం రేవంత్ డిమాండ్‌పై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు స్పందించారు. శుక్రవారం ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భాస్కర్ అవార్డు ఇవ్వాలని సెటైర్ వేశారు.నోబెల్ కాదు.. గోబెల్స్ ప్రచారం ప్రైజ్ ఇవ్వొచ్చు అని విమర్శించారు. దత్తాత్రేయను ఉపరాష్ట్రపతి చేయాలని సీఎం రేవంత్ కోరడం సంతోషాన్నిచ్చిందని అన్నారు. తాము కూడా సీఎం రేవంత్ రెడ్డికి ఒక డిమాండ్ చేస్తున్నామని..మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లేదా? పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్‌కు సీఎం పదవి ఇవ్వాలని డిమాండ్ చేవారు.

## పంటల నమోదులో ఎస్ఏఆర్ డాటా

ప్రజా గొంతుక డెస్క్




రాష్ట్రంలో సాగవుతున్న పంటల వివరాలను అంచనా వేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు ప్రతిపాదనలు చేసింది.పంటల నమోదులో ఎస్ఏఆర్ డాటా వినియోగం ప్రాముఖ్యతను వివరించింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం26 జూలై 2025

## మేజర్ గ్రామపంచాయతీ దౌల్తాబాద్ లో గులాబీ జండా ఎగురవేస్తాం



దౌల్తాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అజ్మతలి ప్రజా గొంతుక//హత్నూర జులై 25// రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మేజర్ గ్రామపంచాయతీ దౌల్తాబాద్ లో గులాబీ జెండా ఎగరవేస్తామని దౌల్తాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అజ్మత్ అలి అన్నారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హత్నూర మండలంలోనే మేజర్ గ్రామపంచాయతీ అయిన దౌల్తాబాద్ లో గులాబీ జండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి మేము మా పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 18నెలల కాలం గడచినప్పటి కి అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు.రైతులకు రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ పూర్తిస్థాయి లో రుణ మాఫీ చేయలేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత బి ఆర్ ఎస్ అయాంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది తే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు.ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై నమ్మకం పోయిందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం అన్నారు.




## అర్హులైన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి


ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ గాజుల రామారం ప్రాంతానికి చెందిన మహమ్మద్ అమీరుద్దీన్ తండ్రి మహమ్మద్ బషీరుద్దీన్ (57), 132 – జీడిమెట్ల డివిజన్ న్యూ వివేకానంద నగర్ కి చెందిన లక్ష్మమ్మ కేరాఫ్ నాగరాజు (72) లు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు మక్సూద్ అలీ, ప్రవీణ్ ల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మహమ్మద్ అమీరుద్దీన్ కు 2,25,000/- రూపాయలు, లక్ష్మమ్మ కు 2,00,000/- రూపాయల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా శుక్రవారం చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులు, మా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, యేసు, కుంట వేణు, చిన్నా, నవీన్, శివ నాయక్, ప్రసాద్, బి.రాధాభాయ్, డి.దుర్గ తదితరులు పాల్గొన్నారు.




## రేబర్తి గ్రామ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ సొసైటీ "గోడపత్రిక" మరియు "కరపత్రం" ఆవిష్కరణ.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిధి::(ఏలూరి,బాలకృష్ణ) జులై: 25:సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, రేబర్తి గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ సొసైటీ గోడ పత్రికను మరియు కరపత్రాన్ని మండల విద్యాధికారి వరదరాజు మరియు అసిస్టెంట్ కోఆర్డినేటర్ బాకీ చంద్రబాను గ్రామ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఉపాధ్యాయులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈనెల 31వ తారీకు వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా అడ్మిషన్లు తీసుకొనబడును అని తెలియజేశారు. ఆగస్టు 1వ తారీకు నుండి 31వ తారీకు వరకు అపరాధ రుసుముతో అడ్మిషన్లు తీసుకొనబడును, ఇట్టి విషయాన్ని అభ్యాసకులు గుర్తించగలరు అని తెలిపారు. కావున అపరాధ రుసుము చెల్లించకుండా జులై 31వ తేదీ వరకు అడ్మిషన్లు తీసుకోవాల్సిందిగా కోరారు, ఓపెన్ స్కూల్ 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో చేరే వారికి, విద్యపై మక్కువ ఉన్నటువంటి వాళ్ళు, బడి మధ్యలో మానేసినటువంటి వాళ్ళు,ఉద్యోగ ప్రమోషన్లకు,గృహిణులకు ఇది చక్కనైనటువంటి అవకాశం అని తెలిపారు.10వ తరగతి ఇంటర్మీడియట్ పూర్తి చేసుకునేటువంటి అవకాశం ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పించినందున ఇట్టి అవకాశాన్ని అందరు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఆసక్తి కలిగినటువంటి వారు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు, ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్ కుమార్,శిరీష,చంద్రారెడ్డి,రవి,నరసింహులు,మల్లేశం,శ్రీనివాస్ రెడ్డి, రఫత్,ప్రశాంత్,కిష్టయ్య,రాములు, తదితరులు పాల్గొన్నారు. మిగతా వివరాలకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు. 9948250886,9573101312




## డిగ్రీలో చేరగోరే విద్యార్థినీ, విద్యార్థులకు సువర్ణావకాశం..

గుండెబోయిన జానయ్య యాదవ్,అకడమిక్ డైరెక్టర్ సిద్ధార్థ డిగ్రీ %ఉ% పీజీ కళాశాల నల్గొండ,సెల్ నం:9989140721 (నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 25 డిగ్రీలో చేరదలచిన విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేయునది నల్లగొండ పట్టణంలో 32 సంవత్సరాల నుండి,బస్ స్టాండ్ కు అతి సమీపంలో నడుపబడుచున్న సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల,నటరాజ్ థియేటర్ దగ్గర,డాక్టర్స్ కాలనీ, నల్లగొండ (కళాశాల కోడ్:4022) నందు బిఎస్సీ,బీకాం, బిబిఎ, బి ఏ(ఇంగ్లీష్ మీడియం/తెలుగు మీడియం) కోర్సులలో చేరదలచుకున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి డెవలప్మెంట్ ఫీజులు లేకుండా కేవలం ఫీజు రీయింబర్స్మెంట్ (ఆర్ టి ఎఫ్ స్కాలర్షిప్స్) తోనే కోర్సు చేసే అవకాశాన్ని కల్పిస్తున్నాము. స్పెషల్ ఫేస్ దోస్త్ ద్వారా మా సిద్ధార్థ డిగ్రీ%ఉ%పీజీ కళాశాలను మొదటి ఆప్షన్ గా ఎంచుకొని ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోగలరని మనవి.నోట్: మా కళాశాలకు సర్టిఫికెట్స్ ద్వారా సంప్రదించినట్లయితే (దోస్త్) రిజిస్ట్రేషన్ ఫ్రీగా చేయబడును

## పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి:

ప్రెస్ నోట్:25-07-2025



సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ రాష్ట్రంలోని పెండింగ్ (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):ప్రాజెక్టులన్నిటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు తీగల సాగర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్టు) మునుగోడు నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ప్రారంభ సభకు కర్నాటిమల్లేశం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే పెండింగ్లో ఉన్న రిజర్వాయర్లను లింకు కెనాల్ ద్వారా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చేముందు పెండింగ్ ప్రాజెక్టులన్నిటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. శివన్నగూడ రిజర్వాయర్, కిష్టారాంపల్లి ప్రాజెక్టులే కాకుండా ఈ మునుగోడు ప్రాంతంలో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే వరకు ఐక్య పోరాటాలు కొనసాగిస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ముంపునకు గురైన రైతంగానికి 2013 చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతాంగానికి ఇచ్చిన హామీలలో రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదని రైతు భరోసాను ఎకరానికి పంటకురూ. 7500 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి, గత వానాకాలం అసలే ఇవ్వలేదని యాసంగిలో నాలుగు ఎకరాల లోపు వారికి ఇచ్చారని ఆయన అన్నారు. రైతులు పండించిన పంటలకు కరువులు, వరదలు, అకాల వర్షాలు చీడ పీడలు వచ్చిన సందర్భంలో పంట నష్టం జరిగితే పంటల భీమా పథకం అమలు చేయలేదని అన్నారు. కౌలు రైతులు 30% పైగా వ్యవసాయం చేస్తున్నారని వీరికి 2011 చట్టం ప్రకారం రుణ అర్హతకార్డులు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రుణ అర్హత కార్డులు ఉంటే కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అమలయ్యే అవకాశం ఉంటుందని, రైతు బీమా సౌకర్యం కూడా వచ్చే అవకాశం కూడా ఉంటుందని వారు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలలో సగానికి పైగా కౌలు రైతులే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన6 పంటలకు బోనస్ ఇస్తానని హామీ ఇచ్చారని, కేవలం సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. ఈ శిక్షణా తరగతుల ప్రిన్సిపాల్ గా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, దామెరలక్ష్మి, ఎఫ్ ఎస్ సిఎస్ డైరెక్టర్ అచ్చిన శ్రీనివాస్ , కర్నాటి సుధాకర్, వేముల లింగస్వామి, యాసరాణి శ్రీను, కర్నాటి వెంకటేశం, నీలకంఠం రాములు,వల్లూరి శ్రీశైలం, రామలింగ చారి, , కొమ్ము లక్ష్మయ్య,ఈరటి వెంకటయ్య, టేకుమెట్ల కృష్ణ, పడసబోయిన యాదగిరి, బొమ్మరగోని నరసింహం, బండారు కృష్ణయ్య, దుబ్బాక రాములు, రాఘవేంద్ర, వెంకటయ్య, కొట్టం యాదయ్య,తదితరులు పాల్గొన్నారు



## లైఫ్స్పాన్ ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో నూతనంగా ప్రారంభమైన లైఫ్స్పాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 300 మంది పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నట్టు లైఫ్స్పాన్ హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది. ఇందులో థైరాడ్, యూరిక్ యాసిడ్, లిపిడ్ ప్రొఫైల్, బిపి షుగర్ వంటివి ఉచితంగా నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా లైఫ్స్పాన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ కుమార్,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సురేష్ రాజు మాట్లాడుతూ..... గుండ్ల పోచంపల్లి మున్సిపల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, అలాగే మున్సిపల్ ప్రజలు నాయకులందరూ అద్భుతంగా స్పందించారని అన్నారు. 300కు పైగా మంది ఈ యొక్క ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహి%శీ%చుకున్నారని, వారికి డాక్టర్లు సలహాలు సూచనలు అందించడం జరిగిందన్నారు.ఉచిత మెగా క్యాంపును విజయవంతం చేసిన ప్రజలందరికీ డాక్టర్లకు అభినందనలు తెలియజేసిన లైఫ్స్పాన్ హాస్పిటల్ సీఓఓ జూపాక ఆనంద్ కుమార్.ఈ కార్యక్రమంలో లైఫ్స్పాన్ హాస్పిటల్ డాక్టర్లు,గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుంద భానుచందర్, నాయకులు వడ్డే ప్రవీణ్, వడ్డే నరహరి తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ వెళ్లనున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ ఢిల్లీ ఇందిరా భవన్ లో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీ కుల గణన, బీసీ రిజర్వేషన్లు, బీసీ బిల్లులు, ఆర్డినెన్స్ అమలుపై సమగ్ర నివేదికను కాంగ్రెస్ అగ్రనేతలకు సమర్పించే ప్రెజెంటేషన్ లో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొననున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ద్వారా ఆమోదించుకున్న బీసీ రిజర్వేషన్ల అమలు, శాస్త్రీయంగా నిర్వహించిన కుల గణన, బీసీ ఆర్డినేన్స్ వంటి అంశాలు కేంద్రానికి పంపిన సందర్భంగా వాటిని రాష్ట్రపతి ఆమోదం కోసం కేంద్రంపై దృష్టి సారించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహంతో కాంగ్రెస్ హైకమాండ్ లోతైన చర్చలు జర్పనున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్, వాకిటి శ్రీహరి లతో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,బొమ్మ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను పలు సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గానికి చెందిన ప్రజలు, పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు.సానుకూలంగా స్పందించిన కృష్ణ మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## జే.ఏ.సి నాయకుల అధ్వర్యంలో చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధనకై బంద్ విజయవంతం.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై: 25: చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధించడానికి జె.ఎ.సి చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ ఆదేశాల మేరకు నేడు చేర్యాల,దూల్మిట,మద్దూరు,కొమురవెల్లి, రెవెన్యూ డివిజన్ బంద్ కార్యక్రమం లో భాగంగా 25వ తేది శుక్రవారం రోజు మద్దూరు మండల కేంద్రంలో బందును ప్రకటించడం జరిగింది. ఈ బందులో భాగంగా జే.ఏ.సీ నాయకులు మాట్లాడుతూ, పార్టీలకు అతితంగా సంఘాలకు అతితంగా ప్రతి ఒక్కరు పాల్గొని బందును విజయవంతం చేయడం జరిగిందని, మండల కేంద్రాల బంద్ స్వచ్ఛందంగా సంపూర్ణంగా సాగుతున్న నేపథ్యంలో ఉదయం నుంచే జే.ఏ.సీ నాయకులు రోడ్డు మీదకు వచ్చి పాదయాత్ర చేస్తున్న నేపథ్యంలో "జై చేర్యాల జై రెవెన్యూ డివిజన్" అంటూ నినాదాలతో పోరెత్తించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను ఆత్మ గౌరవాన్ని తెలుపడమనేది, వ్యాపార వాణిజ్య సంస్థల స్వచ్ఛంద బందుకే నిదర్శనమన్నారు, ఈ కార్యక్రమంలో జే.ఏ.సీ నాయకులు, జంగిలి యాదగిరి, గడిపే రవి, కొంద్ర మల్లేష్, పాకాల ఇసాక్, ఉప్పల సందీప్, చిలుక సతీష్, ముస్త్యాల నవీన్, రాంబాబు, ఎం.డి ఫసి, ఆంజనేయులు,శ్రీనివాస్, కుమార్,రాజు,చిలుక పర్శరాములు, చిలుక దశరథం, తొల్ల శరత్, తదితరులు పాల్గొనడం జరిగింది.




## కమ్మని తెలుగు కిచెన్,రెస్టారెంట్ ను ప్రారంభించినశంభీపూర్ క్రిష్ణ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోనీ బాచుపల్లి మియాపూర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్మని తెలుగు కిచెన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని అందించి ప్రజల నుండి మన్నన్నలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ పల్పనురి విష్ణు వర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ జెనరల్ సెక్రటరీ కోల్తుర్ మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ధర్మా రెడ్డి, కొసరు రవి, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి: కెఎల్ఆర్

బోనాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి.కిచ్చెన్నతో భేటీ అయిన కుర్మల్ గూడ వాసులు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో.. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..కాలనీల సమస్యలను తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.బడంగ్ పేట కార్పొరేషన్ కుర్మల్ గూడ జన్నురం కాలనీ వాసులు... సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోద్రమోని మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కేఎల్ఆర్ ను కలిశారు.తుక్కుగూడ కార్యాలయంలో పార్క్, మంచినీటి కొరత, స్మశానవాటిక సమస్యలపై కిచ్చెన్నకు వినతి పత్రం అందజేశారు.వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి... సంబంధిత అధికారులతో మాట్లాడారు. సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దాలని కోరారు.బోనాల సందర్భంగా విద్యుత్, వాటర్, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని కేఎల్ఆర్ సూచించారు. అమ్మవారి బోనాలకు రావాలని కిచ్చెన్నగారిని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం మండలంలో పలువురికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీ ఎం ఆర్ యఫ్) చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయి చేతుల మీదుగా అందజేశారు. మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 47 మంది లబ్దిదారులకు 17 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ%ొ% తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని రాష్ట్రంలో వైద్యం విద్యకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పెద్దపీట వేస్తున్నారని అన్నారు, రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు.గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదని సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో మల్లు భట్టి విక్రమార్క ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నారన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా సూచించారు.అలినాగారం అంబర్పేట చిలుకూరు దెందుకూరు దేశినేనిపాలెం దిడుగుపాడు ఖాజీపురం కంభంపాడు మధిర మడుపల్లి మహాదేవపురం మల్లవరం మాటూరు నిదానపురం రొంపిమల్ల సిద్ధినేనిగూడెం సిరిపురం వంగవీడు రాయపట్నం గ్రామాలకు చెందిన 47 మంది లబ్ధిదారులకు 17 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బాణావత్ వెంకటరమణ నాయక్ సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు మువ్వ వెంకయ్య బాబు నిడమనూరి వంశీకృష్ణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు బొల్లెద్దు రాజేంద్ర, మాగం ప్రసాద్ మైలవరపు చక్రి, రామారావు సాలిక సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు ఎక్కిటాల కృష్ణారావు బొల్లె పోగు సత్యానందం ఆళ్ల కృష్ణ గౌసుద్దీన్ దూదేకుల జానీ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ మెయిన్ రోడ్ లో పాదచారులకు ఇబ్బంది పడుతున్నారని గత నెల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించి విజ్ఞప్తి చేయగా అధికారులతో మాట్లాడి మునిసిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు మంజూరు చేయించి శుక్రవారం సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పద్మ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రావు శామీర్ పేట్, జి . మల్లేష్, జి . శ్రీను, హరివర్ధన్ రావు, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొలన్ మనోజ్ రెడ్డి, కె .రాకేష్, అంజయ్య గౌడ్, ప్రభాకర్, నవీన్, వంశీ కృష్ణ,ఎండీ తారే, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ దూళ్ళ వెంకటేశ్వర్లుకి శ్రద్ధాంజలి ఘటించిన గోధూళి వాకర్స్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర గోధూళి వాకర్స్ సభ్యులు దెందుకూరు యస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూళ్ళ శ్యామలరావు తండ్రిగారైన దూళ్ళ వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమం దెందుకూరు లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి గోధూళి వాకర్స్ యల్ మోహన్ రెడ్డి చిలుకూరి సత్యనారాయణ రెడ్డి నంబూరి శ్రీహరిరావు వాసంశెట్టి కోటేశ్వరరావు కటికల సీతారామిరెడ్డి దిరిశాల జగన్మోహన్ రావు వేమూరి సునీల్ పుట్లూరి శ్రీనివాసరెడ్డి చిట్టేల శేషు తదితరులు హాజరై స్వర్గీయ వెంకటేశ్వర్లు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక న్యూస్ / శాయంపేట జూలై 25 : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన గుగులోతు మాన్య నాయక్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు వారి యొక్క కుటుంబానికి పరామర్శించి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ శానం మంజుల పరమేష్, జాలిగాపు అశోక్ ,గండి రాజయ్య, పోతు రమేష్ ,శానం కుమారస్వామి ,దాసరి రాజు, శ్రీపతి అశోక్, శానం నరేష్ ,గుగులోతు రమేష్, మల్రాజ్ జితేందర్ ,మహమ్మద్ మద్దూన్ పాషా, శోభన్, రాజు, ఇర్యానాయక్ పాల్గొన్నారు



## కమ్మని తెలుగు కిచెన్ అండ్ రెస్టారెంట్ ప్రారంభంలో కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోనీ మియాపూర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్మని తెలుగు కిచెన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం మాట్లాడుతూ.... ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని అలాగే రెస్టారంట్ ను విజయవంతంగా నడిపించి మంచి లాభాలు పొందాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బుయ్యని శివ, సంతోష్ ముదిరాజ్, సోము, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి, మల్యాల రమణి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం26 జూలై 2025

# దేశ రక్షణ లో అమరుడైన వీర జవాన్ జ్ఞాపకార్ధం

**అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలోవిద్యార్థులకు షూ"పంపిణీ కార్యక్రమం (నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 25**




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం ఈరేటి నరేష్ మౌనిక దంపతుల సహకారంతో దేశ రక్షణ లో అమరుడైన వీర జవాన్ కీ"శే" ఈరేటీ మహేష్ జ్ఞాపకార్ధంగా మధారిగూడేం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూ"పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమీర్అలి మాట్లాడుతూ దేశ రక్షణ లో అమరుడైన ఈరేటీ మహేష్ జ్ఞాపకార్ధంగా విద్యార్థులకి షూ పంపిణీ కార్యక్రమం చేయ్యాలనే ఆలోచన వారి కుటుంబ సభ్యులకు రావడం వారి సహకారం తో ఈరోజు ఇరవై మంది విద్యార్థులకు షూ అందించటం జరిగింది ఈరేటీ మహేష్ తాను లేకున్నా ఆయన పేరు మీద ఈరోజు జరిగిన ఈ సేవ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరిలో సేవా దృక్పథం పెంచి ఈ చిన్నారుల చిరునవ్వు లో చిరకాలం నిలిచిపోతారు అని అన్నారు ఈకార్యక్రమంలో పాల్గోని వీర జవాన్ కి నివాళి అర్పించి ఆయన త్యాగం గురించి దేశ భక్తి గురించి పిల్లలకి చేప్పటం వారిలో దేశభక్తి సేవా దృక్పథం పెరుగుతాయి అని స్కూల్ ప్రధానోపాధ్యులు వీరాసింగ్ అన్నారు మానవ సేవే మాధవసేవ దేశం కోసం ప్రాణం అర్పించిన వీర జవాన్ ఈరేటీ మహేష్ అమ్మ నాన్నలకి పాథాభివందనం ముగ్గురు కొడుకులు ఉంటే ఇద్దరు కొడుకులని దేశ రక్షణకై పంపించిన వారి దేశ భక్తి చాల గొప్పది అని మైనారిటీ సెల్ అధ్యక్షులు మజహర్ మొయినోద్దిన్ అన్నారు మధారిగూడేం గ్రామం నుండి దేశ రక్షణ లో ఉన్న సైనికులు అందరికి పేరు పేరున ధన్యవాదాలు దేశ సరిహద్దుల్లో మీరు చేసే సేవ అభినందనీయం దేశ రక్షణ లో ప్రాణాలు పణంగా పెట్టి భారతీయ ప్రజల భద్రత కోసం మీరు చేసే సేవా చాల గొప్పది అని మైనారిటీ నాయకులు అన్వరొద్దిన్ అన్నారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు ముఖ్యంగా కీ"శే" ఈరేటీ మహేష్ అమ్మ నాన్నలకి వారి కుటుంబ సభ్యులకు అమీర్అలి ఫౌండేషన్ టీమ్ సభ్యులందరికి కృతజ్ఞతలు ఆయన మన మధ్యలో లేకపోయినా వారి జ్ఞాపకార్ధంగా చేసే సేవా కార్యక్రమాలు లో చిరంజీవిగా ఉంటారు అని ఉపాధ్యాయులు ఏడుకొండలు అన్నారు అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆనారోగ్యం తో భాదపడుతున్న నిరుపేద కుటుంబాలకి చేయూతగా సహాయం అందించటం అత్యవసర సమయంలో రక్తదానం చేయడం జరుగుతుంది ఈరోజు మరో మంచి స్ఫూర్తినిచ్చే కార్యక్రమం చేసేందుకు ముందుకు రావడం జరిగింది గత సంవత్సరం ఈరేటీ మహేష్ జ్ఞాపకార్ధం గా విద్యార్థులకి నోట్ బుక్ పెన్నులు అందించారు ఈరోజు ఈరేటీ నరేష్ మౌనిక దంపతుల సహకారంతో విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని మధారిగూడేం గ్రామ పంచాయతీ కార్యదర్శి నిరంజన్ అన్నారు ఈ కార్యక్రమం లో ఈరేటీ యాదయ్య పార్వతమ్మ నరేష్ మౌనిక దంపతులు స్కూల్ చైర్మన్ రావులపాటీ శ్రీను పూజిత దంపతులు గడ్డం రమణయ్య కాకునూరి సైదులు ఇబ్రహీం యూసుఫ్ జాని ,కృష్ణ ,శంకర్ నాగరాజు వాజిద్ ,గౌస్ బాబ సలీమ్ యూసుఫ్ , పాల్గొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26,000 ఇవ్వాలి





ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని పని వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ టియుసి రాష్ట్ర కమిటీ పిలుపులో ఈరోజు నేలకొండపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు టి యు సి ఐ( ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా)ఆధ్వర్యంలోధర్నా చేసి జీవో నెంబర్ 282 ని రద్దు చేయాలని 10 గంటల పని దినాన్ని రద్దు చేయాలని ఎనిమిది గంటల పని ని కొనసాగించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నేలకొండపల్లి తాసిల్దార్ వెంకటేశ్వరరావుకు అందజేయడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి యు సి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ఏరియా కార్యదర్శ పగిడి కత్తుల రామదాస్ మాట్లాడుతూ దశాబ్దాలుగా కనీస వేతనాలు లేకుండా అత్యధిక పని గంటలకు, గ్రామపంచాయతీ వైద్య విద్య విద్యుత్ కేజీబీవీ తదితర ప్రభుత్వ రంగాల్లో పనిచేసే వర్కర్స్ శ్రమదోపిడికి గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నాడు కార్మికులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చిందని హామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ, విద్యా వైద్య రైల్వే మున్సిపల్ తదితర ప్రభుత్వ రంగాల్లో పని చేసే కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రమోషన్ లేకుండా మగ్గిపోతున్నారని ఆయన ఆవేదన చెందారు. ఏ విధమైన జీవోలను ప్రభుత్వ రంగాల్లో పనిచేసే కార్మికులకు అమలు కావడం లేదని దీని వలన తీవ్ర వివక్ష ఎదుర్కొంటున్నారన్నారు. పని భారం పెరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎస్ ఐ పి ఎఫ్ హెల్త్ స్కీములు ప్రమాద బీమా లాంటి న్యాయ హక్కులు కూడా వారికి లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 31న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ పాలేరు ఏరియా నాయకులు పెదపాక వెంకన్న, పసుపులేటి సైదులు పిచ్చయ్య హిరాలాల్ వెంకటేష్, అనిత వీరకుమారి దుర్గారావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ రామవరం శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక





కార్యదర్శిగా మద్రి గోపీకృష్ణ,సహాయ కార్యదర్శిగా గుత్తుల శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్, జూలై 25/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) పట్టణంలోని సీపీఐ పార్టీ 27వ శాఖ మహాసభలో రామవరం బ్రాంచ్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబిర్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాసభలో మద్రి గోపీకృష్ణ రామవరం శాఖ కార్యదర్శిగా, గుత్తుల శ్రీనివాస్ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్రమశిక్షణ, నిబద్ధత గల కమ్యూనిస్టు నాయకులుగా వారికి ఈ పదవులు దక్కాయి. విద్యార్థి దశ నుంచే సీపీఐ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ వస్తున్న మద్రి గోపీకృష్ణకు రామవరం శాఖ కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజలకు నిస్వార్థ సేవలు అందిస్తున్న సీపీఐ పార్టీ నాయకులు లయన్ గుత్తుల శ్రీనివాస్‌ను సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబిర్ పాషా కార్యకర్తల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కునంనేని సాంబశివరావు మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నీతి, నిబద్ధత గలవారని ప్రశంసించారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా నిలబడుతూ, హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, పీడిత ప్రజలకు అండగా ఉండే సీపీఐ పార్టీలో క్రియాశీలక పదవులు పొందిన నూతన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తూ ప్రజలకు నిస్వార్థ సేవలు అందించి ముందుకు వెళ్లాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఇతర సభ్యులను కూడా ప్రకటించారు.

# మానవత్వం చాటుకున్న ఆత్మీయ సోదరుడు




(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ :జులై :25 నల్లగొండ ఎస్పీటీ మార్కెట్ జగదాంబ మ్యాచింగ్ సెంటర్..యజమాని: మరియు అక్షర కిరణం ఆత్మీయ కుటుంబ సభ్యులు..ఆత్మీయ సోదరుడుశ్రీ "సంగెం"శాంత ధనుంజయ్ యొక్క కుమారుడు.సంగెం వికాస్ పుట్టిన రోజు సందర్భంగా. అక్షర కిరణం మానసిక దివ్యాంగుల ఆనంద నిలయం.లోని పిల్లలకు "అన్నదానం" చేశారు. వికాస్ మీకు జన్మదిన శుభాకాంక్షలు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకొని నిండు నూరేళ్ళు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ.. సదా మీ సేవలో.. మీ అక్షర కిరణం స్వచ్ఛంద సేవా సొసైటి

# చౌటుప్పల్ మండలం లొకాషాయజెండా ఎగరడం ఖాయం




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నేలపట్ల గ్రామం లో మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షత్ రెడ్డి స్థానిక సంస్థల్లో ప్రతి ఒక్క కార్యకర్త పోటీ చేసి విజయం సాధించాలని సందేశం ఇస్తూ ఈసారి చౌటుప్పల మండలంలో కాషాయ జండా ఎగరడం ఖాయమని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలోజు శ్రీధర్ బాబు దూడల బిక్షం గౌడ్ కడారి కల్పన గుజ్జుల సురేందర్ రెడ్డి రమణగోని శంకర్ ఉడుగు యాదయ్య గౌడ్ బత్తుల జంగయ్య గౌడ్ ముత్యాల భూపాల్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ చినుకుని మల్లేశం యాదవ్ శాగ చంద్రశేఖర్ రెడ్డి రాధారపు సత్తయ్య సంపత్ పబ్బు వంశీ లగోని పాండు బుటి శ్రీను కయితి రమేష్ గౌడ్ భతరాజు సత్యం దుర్గ కృష్ణ యాస అశోక్ రెడ్డి పబ్బతి శేఖర్ గౌడ్ దిండు భాస్కర్ గౌడ్ కట్ట కృష్ణ ఉబ్బు బుచ్చయ్య పొట్టబతిని బాలరత్నం అల్మాసిపేట గౌతం తంగెళ్ల వెంకటేశం పబ్బు కుమార్ చిన్నం బాలరాజు అచ్చిరెడ్డి బుచ్చిరెడ్డి శ్రీశైలం కంకల శ్రీశైలం పడుసగోని శ్రీశైలం మందుల బీరప్ప వెంకటేశం రమేష్ ఆకారపు శివ మనం సత్యనారాయణ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సింగరేణి మహిళలకు తేనెటీగల పెంపకంపై శిక్షణ: ఆర్థిక స్వావలంబనకు మార్గం



ప్రజా గొంతుక న్యూస్, జూలై 25/, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సామాజిక బాధ్యతలో భాగంగా, జీకే ఓసి మరియు వి కే కోల్ మైన్ ప్రాజెక్టుల వల్ల ప్రభావితమైన గ్రామాల మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఒక కీలక అడుగు వేసింది. సి.ఎన్.ఎమ్.డి. ఎన్. బాలరాం, ఐ.ఆర్.ఎస్. మార్గదర్శకత్వంలో, కొత్తగూడెం జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన తేనెటీగల పెంపకం శిక్షణా కార్యక్రమం మహిళల ఆర్థిక స్వావలంబనకు మార్గంగా నిలిచింది.సి.ఎస్.ఆర్. కార్యక్రమంలో భాగంగా, త్రిపురకు చెందిన 'మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ' సహకారంతో వంద మంది మహిళలు ఈ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకున్నారు. వీరందరూ మూడు రోజుల పాటు సమగ్ర శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రుద్రంపూర్‌లోని ఆర్.సి.ఓ.ఏ. క్లబ్‌లో జరిగిన సమీక్షా సమావేశానికి జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జి.ఎం. మాట్లాడుతూ, తేనెటీగల పెంపకం ప్రకృతికి, పంటలకు రక్షకుడిని అభివర్ణించారు. తేనె అనేది ఆరోగ్యాన్ని కాపాడే సహజ ఆహార పదార్థం మాత్రమే కాకుండా, ప్రతిరోజూ మన ఆరోగ్య జీవనశైలికి ఎంతో తోడ్పడుతుందన్నారు. తేనెటీగల పరాగ సంపర్కం ద్వారా వ్యవసాయ పంటల దిగుబడి పెరుగుతుందని, రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని, పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో తేనెటీగల పాత్ర అనివార్యమని ఆయన నొక్కి చెప్పారు. అందువల్ల ఈ వ్యవసాయ పద్ధతి ప్రకృతితో మమేకమయ్యే ఒక సుస్థిర మార్గమని ఆయన అన్నారు.ఈ శిక్షణ ద్వారా మహిళలు తమ ఇళ్ల వద్దే తేనెటీగల పెంపకం చేసి అదనపు ఆదాయాన్ని పొందగలరని, తద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించి, కుటుంబాలను అభివృద్ధి చేసి, సమాజానికి మార్గదర్శకులుగా నిలవగలరని జి.ఎం. ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణా కార్యక్రమం పూర్తైన తర్వాత, లబ్ధిదారులందరికీ ఉచితంగా తేనెటీగల పెంపకపు బాక్స్, అవసరమైన కిట్ (ఫేస్ ప్రొటెక్షన్ మాస్క్, గ్లౌజులు, తేనెటీగల భద్రపరచు పరికరాలు) అందజేయబడతాయని ఆయన తెలిపారు. అదనంగా, ఏవైనా సందేహాలు లేదా సూచనల కోసం 'మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్' బృందం రెండు సంవత్సరాల పాటు నిరంతర మార్గదర్శకత్వం మరియు సాంకేతిక సహాయాన్ని అందిస్తుందని, లబ్ధిదారులకు సులభంగా సేవలు అందించడానికి ఈ ప్రాంతంలో వారి ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమం మహిళలకు ఉపాధిని మాత్రమే కాకుండా, వారి జీవితాలను సుస్థిరత, గౌరవం మరియు ఆత్మవిశ్వాసంతో నింపుతుందని తమకు గట్టి నమ్మకం ఉందని జి.ఎం. స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జి.ఎం.తో పాటు కొత్తగూడెం ఏరియా ఏ.ఐ.టి.యు.సి. అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి. వైస్ ప్రెసిడెంట్ ఎండి.. రజాక్, కొత్తగూడెం ఏరియా ఎస్.ఓ. టు జి.ఎం. జి.వి. కోటి రెడ్డి, ఏ.జి.ఎం. ఫైనాన్స్ కె. హనా సుమలత, డి.జి.ఎం. (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డి.వై.పి.ఎం. జి. హరీష్, 'మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ' ట్రైనర్ రాజ్యాలియా మాలిక్ మరియు మహిళా అభ్యర్థులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్ సీఐ ఎస్సైల కు గాంధారి మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ రామకృష్ణాపూర్ శుక్రవారం గాంధారి మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఈనెల 20న ముగిసిన బోనాల జాతర సందర్భంగా మందమరి సిఐ శశిధర్ రెడ్డి ని ఆర్కేపి ఎస్సై రాజశేఖర్ ని మందమరి ఎస్సై రాజశేఖర్ ని కేతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజు ని ఆలయం వద్ద కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించినారు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా భక్తులకు సహకరించినందుకు ఆలయ కమిటీ తరపున సన్మానించడమైనదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జక్కుల సమ్మయ్య టి.ఎం సత్యనారాయణ పారుపల్లి తిరుపతి భీమ సుధాకర్ మొగిలి కనకయ్య కందునూరి రాజయ్య వేణంక కుమార్ రాగం తిరుపతి పల్లె ఓదెలు పోరెడ్డి మొండి నల్లగొని కుమార్ గౌడ్ జక్కుల శంకర్ ప్రధాన అర్చకులు రమణాచారి లవ కుమార్ అయ్యగారు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో, ట్రినిటీ విద్యాలయాల సౌజన్యంతో, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ పర్యవేక్షణలో శ్రీ భవాని అమ్మవారి కి మహిళ భక్తులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి దేవస్థానముకు విచ్చేసే భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు పెద్ది సుధాకర్ శర్మ అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పట్టువస్త్రాలతో, పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ.. శ్రీ భవాని అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని అందులో భాగంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ అర్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమని స్పష్టం చేశారు. ఈ పూజ ద్వారా వారి కుటుంబాలలో సుఖ సంతోషాలు కలగడంతో పాటు చౌటుప్పల్ మున్సిపాలిటీ సైతం అభివృద్ధి బాటలో పయనిస్తుందని దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి ఆశాభావం వ్యక్తం చేశారు.శ్రావణమాసము 3వ శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో వరలక్ష్మి వ్రత కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు సమయపాలన పాటించి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కావలసిందిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య , డాక్టర్ ఉజ్జిని మంజుల, ప్రధాన కార్యదర్శి, ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కే వి బి కృష్ణరావు, ఉపాధ్యక్షులు బొబ్బిళ్ళ సంధ్య, కోశాధికారి పోలోజు శ్రీలత, దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ,మహిళా భక్తులు చింతల విజయ లక్ష్మి, బత్తుల లత, సంద గళ్ళ విజయ, మునుకుంట్ల పద్మ, ఉప్పల కుసుమ, కొసనం అనురాధ, బొడ్డు నిర్మల ముటుకుల్లోజు నీరజ, దాడి పద్మ, కొంపల్లి లక్ష్మి, వనం మమత, సువర్ణ, అనూష, యామిని, పారిజాత, నిమ్మల ఆండాలు, గర్దాసు లక్ష్మి, బొబ్బిళ్ళ సుజాత, అయ్యాడపు రజిత, బొడ్డు నిర్మల ,ఉప్పల దీపిక, కాసాని ఐలమ్మ, పార్శి నికిత, పార్శి శైలజ, బొబ్బిళ్ళ యశోద, వర్కాల స్వప్న, పబ్బు మౌనిక, సురోజు శోభారాణి, గట్టు సక్కు భాయ్, పోలోజు జయశ్రీ, పోలోజువాణి, దాచేపల్లి లక్ష్మి, బద్ధం స్వప్న, కటకం సునీత, ముటుకులోజు విజయ, తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు



# రేషన్ కార్డులు పంపిణీ చేసిన ...జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక//నర్సాపూర్//కౌడిపల్లి// అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలసి కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రేషన్ కార్డు ప్రతి ఒక్కరికి కచ్చితంగా అవసరమని, ప్రభుత్వ పథకాలు పొందాలంటే రేషన్ కార్డు ప్రామాణికం అని ఆమె గుర్తు చేశారు.రైతు భరోసా,రుణ మాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని ఇంకా చాలా మంది మిగిలి ఉన్నారని వారికి కూడా రుణమాఫీ చేయించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ను కోరారు. వడ్డీ లేని రుణాలను కూడా మహిళల అకౌంట్లో జమచేయాలని ఆమె స్పష్టం చేశారు.అనంతరం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని, మీసేవలో ఎవరైతే అప్లై చేశారో వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు.రైతు భరోసా,రుణ మాఫీ కూడా నర్సాపూర్ నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో చేశామన్నారు.కాకపోతే కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ తో మిగిలాయి వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్, కౌడిపల్లి తహసీల్దార్,నర్సాపూర్ తహసీల్దార్ శ్రీని వాస్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి తైతరులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్ శేషగిరి ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో మహదేవ పురం కాలనీలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి చెట్లు నాటె కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి, భాస్కర్,అంజిబాబు కాలనీవాసులు పాల్గొని, ప్రతి ఒక్కరూ ఒక ప్లాటుకు రెండు మోక్కలు నాటి రాబోయే తరానికి మంచి వాతావరణాన్ని అందిద్దాం మొక్కలు నాటుదాం చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడు దామన్నారు.

# చేనేత సంఘాల సమస్యలను పరిష్కరించాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి వినతి

" చేనేత సంఘాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చేనేత సంఘాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు .ఉమ్మడి నల్గొండ మహబూబ్నగర్ జిల్లాలకు చెందిన సంఘాల నేతలు శుక్రవారం హైదరాబాదులోని నివాసంలో రాజగోపాల్ రెడ్డి ని కలిసి పలు సమస్యలను విన్నవించారు. వాటిలో ముఖ్యంగా ప్రతి చేనేత మగ్గానికి ఉన్న జియో ట్యాగ్ అనుబంధ కార్మికులను మొత్తం ముగ్గురు ఉండేలా చూడాలని(గతంలో జియో ట్యాగ్ అనుబంధ కార్మికులు ముగ్గురు ఉండేవారు ప్రస్తుతం ఇద్దరికీ కుదించారు)350 సంఘాలకు సంబంధించిన 50 కోట్ల రుణాలను మాఫీ చేసి కొత్తగా మళ్లీ రుణాలను మంజూరు చేయాలని, చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు.. తన రాజకీయ ప్రస్థానమే చేనేత సంఘాల సమస్యల పరిష్కారంతో మొదలైందని గుర్తు చేస్తూ తప్పకుండా జియో టాగ్ అనుబంధ కార్మికుల పెంపు,రుణమాఫీ కొత్త రుణాల మంజూరు, చేనేత సంఘాలకు ఎన్నికల అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.రాజగోపాల్ రెడ్డి ని కలిసిన వారిలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన సిరిపురం,చౌటుప్పల్, మోత్కూరు, మునుగోడు, పలివెల, పుట్టపాక, సొసైటీ సభ్యులతో పాటు మహబూబ్నగర్ జిల్లాకు చెందిన సొసైటీ సభ్యులు ఉన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం26
జూలై 2025

# విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వానికి చిన్నచూపు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను విద్యకు దూరం చేసే వైఖరిని మానుకోవాలి విద్యాశాఖ మంత్రిని నియమించాలి మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ





చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో అరవిందో జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ కళాశాల బాయ్స్ గర్ల్స్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీజ, మనిషా, దుర్గాప్రసాద్,సిద్ధార్థ్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం విద్యకు దూరం చేసే విధంగా రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా వేహరేస్తూనా మొండి వైఖరిని మానుకోవాలని హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కానీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు అన్నారు విద్యారంగ సమస్యలు చెప్పుకుందామంటే రాష్ట్రంలో విద్యకు మంత్రి లేకపోవడం మధ్య శాఖకు మంత్రిని పెట్టడం ఈ రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుపడాలని వారు మాట్లాడుతూ అన్నారు ఇప్పటికే గ్రామాలనుంచి కళాశాలకు వస్తున్న విద్యార్థులు గ్రామాలలో బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించలేని పరిస్థితిలో ఉన్నారని తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి చేయని యెడల మండలంలో ఉన్న విద్యార్థులు అందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని చెప్పేసి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు దోనూరి శ్రావణ్ నలంద డిగ్రీ కళాశాల కార్యదర్శి ,సృజన, అధ్యక్షులు ప్రవీణ్ కళాశాల విద్యార్థులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లకు ఎయిమ్స్ లో ఉచితవైద్యం అందుబాటులోకి తేవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

-ఆస్కాని మారుతి సాగర్ ప్రజా గొంతుక హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎయిమ్స్ లో ప్రత్యేక సదుపాయాలతో కూడిన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చి ఆరోగ్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు కేంద్ర బొగ్గు,గనుల శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం డిల్లీ లోని ఆయన నివాసంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ నేతృత్వంలో భేటీ అయిన సంఘం నాయకులు ప్రస్తుతం రాష్ట్రంలో జర్నలిస్టు హెల్త్ కార్డులు( %జీనూ%) కేవలం నిమ్స్ లో మాత్రమే చెల్లుబాటు



అవుతున్నాయని, గతంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఈ క్యాష్ లెస్ హెల్త్ కార్డులను అనుమతించేవారని అయితే ప్రస్తుతం కొన్ని లిమిటెడ్ ఆసుపత్రుల వారు, నిమ్స్ ఆసుపత్రి వారు మాత్రమే వీటిని అనుమతిస్తున్న విషయాన్ని ఆయనకు వివరించారు. అయితే రాష్ట్రంలో దాదాపు 23 వేల మంది అక్రిడిటేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వీరి సౌలభ్యం కోసం భువనగిరిలో గల ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ( ఎయిమ్స్) లో ఈ హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యే విధంగా చూడటంతో పాటు కొన్ని ప్రత్యేక వసతులు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. ఈ విషయమై వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి తనకు ఇప్పటికే ఈ విషయంలో ఒక ఆలోచన ఉన్నదని, జర్నలిస్ట్ లతో పాటు దివ్యాంగులకు కూడా ఎయిమ్స్ లో ఉచితంగా మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా త్వరలోనే సంబంధిత కేంద్ర పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రితో భేటీ అయిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానందం, ఐ జే యూ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, ఢిల్లీ అధ్యక్షుడు నాగిల్ల వెంకటేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు తిరుపతి నాయక్, నేతలు కొన్నోజు రాజు, మేక గోపికృష్ణ, ముక్కాల సతీష్, రాజ్ కుమార్ గుజరాతి, పబ్బ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తక్షణ స్పందన- కొత్తగూడెం వంతెన సమస్యకు పరిష్కారం!

ప్రజా గొంతుక న్యూస్ జులై 25/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం గోధుమ వాగుపై నిర్మించిన వంతెన రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా స్థానికులకు పెద్ద సమస్యగా మారింది. చిన్నపాటి వర్షానికే గుంటలు ఏర్పడి, చెరువును తలపిస్తూ ప్రమాదకరంగా మారుతున్న ఈ రహదారిపై ప్రయాణించాలంటే ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఈ తీవ్రమైన




సమస్యను ఇటీవల జరిగిన విలేకరుల సమావేశంలో స్థానిక విలేకరులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల కష్టాలను ఆలకించిన ఎమ్మెల్యే, క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించారు. ఇది కేవలం ఒక రాజకీయ నాయకుడి మాటల వరకే పరిమితం కాకుండా, ఆయన తక్షణ ఆచరణతో చూపిన నిబద్ధత అందరినీ ఆశ్చర్యపరిచింది.విలేకరుల సమావేశం ముగిసిన వెంటనే, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్వయంగా రామవరం గోధుమ వాగు వంతెన వద్దకు చేరుకున్నారు. రహదారి దుస్థితిని స్వయంగా పరిశీలించారు. రోడ్డుపై ఉన్న పెద్ద పెద్ద గుంటలు, వర్షపు నీటితో నిండిన ప్రాంతాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షుణ్ణంగా అర్థం చేసుకున్నారు.అధికారులకు తక్షణ ఆదేశాలుసమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే, అక్కడికక్కడే సంబంధిత అధికారులను పిలిపించారు. ప్రజలు పడుతున్న కష్టాలను వారికి వివరించి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం మరమ్మతులు కాకుండా, రోడ్డు నాణ్యతను మెరుగుపరిచి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తక్షణ స్పందన, సమస్య పరిష్కారానికి ఆయన తీసుకున్న చొరవ పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లుగా విన్నవించుకుంటున్నా పట్టించుకోని సమస్యను, ఎమ్మెల్యే ఒక్కరోజులోనే పరిష్కార దిశగా అడుగులు వేయడం పట్ల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పనితీరు పట్ల విస్తృత ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఇది ప్రజా ప్రతినిధి అంటే ఇలా ఉండాలి అనేందుకు ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి..మధుసూదన్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూ యస్ పి సి) ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమాలలో మొదటి దశ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గుర్రంపోడ్ మండల తాసిల్దార్ పి. శ్రీనివాస్ కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా యుటీఫ్ మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూ యస్ పి సి) ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ



పోరాటం లో భాగంగా ఈ రోజు మండల తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రి గారికి వినతి పత్రాలు సమర్పించామని,ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు.ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హత లేని డీఈఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు ,నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడ్ మండల యూ యస్ పి సి స్టీరింగ్ కమిటీ నాయకులు టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షురాలు విజయ నిర్మల, ఏ. యాదగిరి, ఎం. సురేష్, సృజన, వెంకటేశ్వర్లు, కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

ప్రజా గొంతుక న్యూస్,(జులై 25)సూర్యాపేట:శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రమునకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సంతోషిమాత ఉద్యాపన వ్రతం నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. శ్రావణమాసం మొదటి శుక్రవారం కావడంతో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని చీరలు, రవికలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వైభవలక్ష్మి వ్రతం నిర్వహించారు.ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారిని ప్రత్యేక ఊయలలో పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులందరికీ అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నూక వెంకటేశ గుప్త ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్,బెలిదే అనే అశోక్, పబ్బా ప్రకాశరావు, సోమ శ్రీశైలం,దేవరశెట్టి సోమయ్య, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, మహంకాళి ఉపేందర్, బజ్జూరి శ్రీనివాస్, నూక రవిశంకర్ , బ్రాహ్మ0డ్ల పల్లి శివప్రసాద్ బ్రాహ్మ0డ్ల పల్లి పల్లి నాగమణి, కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ, గాయం శ్రీదేవి, పాటి వనజ, తెడ్ల పల్లవి,కొల్లూరి రత్నమాల దేవాలయ సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలో ఈ ఇల్లు అర్హత ఉందా లేదా...? అధికారులకు కనపడటం లేదా..?

వైయస్సార్సీపి బోనకల్ మండల మాజీ అధ్యక్షులు ఇరుగు జానేష్.... బోనకల్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు మాట్లాడుతూ బోనకల్ మండల కేంద్రంలోని ఇలాంటి ఇల్లు చాలా ఉన్నాయి ఈ బంగ్లా ఇరుగు రాము అనే అతను ఇది చాలా బాగున్నది ఇలాంటి వాళ్లను ఈ మండలంలోని అధికారులు చూడాల్సింది పోయి కమిటీలు ద్వారా అర్హులను నిర్ణయించడం ఇబ్బందికరంగా ఉంది అన్నారు. అదేవిధంగా విలేకరులకు ఒంటరి మహిళలకు స్థలం ఉన్న ఒక కుటుంబంలోని ఇద్దరు ముగ్గురు కుటుంబాల నివసిస్తున్న వారికి అర్హతలు లేవు








ఒంటరి మహిళలకు ఇల్లు ఇస్తామని చెప్పి బూటకపు వాగ్దానాలు చేసి అధికారంలో కూర్చున్న కాంగ్రెస్ పార్టీకి ఇవన్నీ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆలోచించి రేపు రానున్న ఎంపీటీసీలు జడ్పీటీసీలు గ్రామపంచాయతీ ఎన్నికలు ఈ ప్రభుత్వాన్ని తిరస్కరించాలని అయినా అధికారులు లేకుండా కమిటీలు వారే నిర్ణయించడం సరికాదని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని చెప్పిన ఈ ప్రభుత్వం ఇప్పుడు కమిటీల ద్వారా అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ మండలంలోని పెంకు టిల్లు ఉండి అవి ఎప్పుడు కూలతాయో అనే భయభ్రాంతులతో బతుకుతున్న కొన్ని కుటుంబాలు అలాంటి కుటుంబాలకు న్యాయం చేయవలసింది పోయి అన్ని సక్రమంగా ఉన్న వారికి ఇల్లు కేటాయించడం సరికాదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల నాయకులు కోరుకుంటున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## మధిర మున్సిపల్ కమీషనర్ సంపత్

### కుమార్ ఆధ్వర్యంలో ఫ్రైడే - డ్రై డే కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రతి శుక్రవారం ఫ్రైడే – డ్రైడే కార్యక్రమములో భాగముగా ఈ రోజు మధిర మున్సిపల్ కమిషనర్ కమిషనర్ ఆధ్వర్యంలో పలు వార్డులలో ఫ్రైడే– డ్రై డే కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న వలన డెంగ్యూ మలేరియా మరియు టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వాడకంలో లేని కులర్లు తొట్టిలు మరియు టైర్ల లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గోపాల్ రావు వార్డు ఆఫీసర్లు మెప్మా ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది మరియు ఆశ వర్కర్ లు, హెల్త్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చెయ్యాలి.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై: 25: సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిల్లాపురం గ్రామంలో మంజూరు అయినా నిరుపేద కుటుంబ లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల ఇంటి నిర్మాణానికి, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ దామోదర్ రావు మార్కింగ్ మరియు క్యాప్చరింగ్ చేయడం జరిగింది. అదేవిధంగా మండల ప్రత్యేక అధికారి శ్రీమతి రాధిక అట్టి లబ్ధిదారులకు మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించి త్వరతగతిన మొదలుపెట్టి సకాలంలో పూర్తి చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రజియా, మాజీ ఉపసర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, మరియు లబ్ధిదారులు కొత్తపల్లి రమ్య శ్రీకాంత్ పాల్గొన్నారు.



## మద్దూరు దూల్మిట్ట మండలాల్లో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై: 25: డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా శాఖ 2025 2026 సంవత్సరంలకు గాను దూల్మిట్ట మండలం నందు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.కిష్టయ్య మాట్లాడుతు, ఉపాధ్యాయ సమస్యలను సాధించడంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ముందు భాగంలో నిలుస్తుందని సామాజిక అంశాల పట్ల స్పందిస్తుందని, విద్యార్థుల యొక్క అభివృద్ధి తమ లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం అనూహ్య స్పందన లభించిందని తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు బాకి చంద్రభాను, కొలుపుల రాములు మాట్లాడుతూ, విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయులకు రావాల్సిన న్యాయమైన కోరికలను తీర్చాల్సిందిగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు, ఇట్టి కార్యక్రమంలో మండల బాధ్యులు రాజ్యలక్ష్మి, నర్సింలు, మల్లేశం, మహమ్మద్ రఫ్ఫత్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది.

బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు వీరేష్ గౌడ్ ప్రజా గొంతుక//నర్సాపూర్//హత్నూర//



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో బి ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు వీరేష్ గౌడ్ ధీమా వ్యక్తంచేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ హత్నూర మండల పరిధిలోని అన్ని ఎంపీటీసీ లతో పాటు జడ్పీటిసి స్థానంలో కూడా ఘన విజయం సాధించి తీరుతామని ఆయన ఆశా బావం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికీ 18 నెలలు గడిచినా అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం పోయిందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ దే ఘన విజయం అన్నారు. రైతు భరోసా, రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ పూర్తిస్థాయి లో రుణ మాఫీ చేయలేక రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.




## ఎస్పీ రావుల గిరిధర్ ని కలిసిన కంజర్ల కృష్ణమూర్తి,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రాపురం జులై 25, ఈరోజు వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి , అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం , అఖిల భారత విశ్వకర్మ మహాసభ మహిళా అధ్యక్షురాలు జ్యోతి , మధుచారి , రాజేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.




## కేటీఆర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీచేసిన తిరుమలేష్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 25 (ప్రజాగొంతుక) : గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గుర్ల తిరుమలేష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం తిరుమలేష్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబ సభ్యులే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసుకుంటారని ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలన్నదే గౌరవ మాజీ మంత్రి కేటీఆర్ గారి ఆలోచన అని ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమానికి కేటీఆర్ గారు శ్రీకారం చుట్టారని ఎందరో కుటుంబాలకు కేటీఆర్ గారు సహకారం అందించారని కేటీఆర్ అభిమానిగా ఉద్యమకారుడుగా సంవత్సరాల నుండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని రాబోయే ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేటీఆర్ బాధ్యతలు చేపడతారని తెలంగాణ రాష్ట్రం బి ఆర్ ఎస్ పార్టీతోనే సుభిక్షంగా ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని హైడ్రో పేరుతో లక్షల కోట్లు దోచుకుని నిరుపేదల సొంతింటి కలను వారి ఆశలను వారి జీవితాలను నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అర్థమైందని. రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి రోజులు వస్తాయని కేటీఆర్ గారికి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తిరుమలేస్ అన్నారు, కార్యక్రమంలో పట్లోళ్ల నరసింహారెడ్డి రాపోలు రాజశేఖర్ మార్తా సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వి లో విలీనం కొరకు హైదరాబాద్ కు తరలి వెల్లిన టి ఆర్ వి ఎస్ పి నాయకులు

**ప్రజా గొంతుక న్యూస్, (జులై 25)సూర్యాపేట ప్రతినిధి:**



మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంటు సందీప్ నేతృత్వంలో 800 మంది విద్యార్థులతో టి ఆర్ వి ఎస్ పి ని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగంలో విలీనం చేసేందుకు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుంచి శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలో హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ ముదిరెడ్డి అనిల్ రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి లు జెండా ఊపి వాహన శ్రేణిని ప్రారంభించి మాట్లాడారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రజా పోరాటానికి ఆకర్షితులై తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ ను బిఆర్ ఎస్ విలో విలీనం చేసేందుకు నిర్ణయించడం హర్షనీయమని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాడాలని బిఆర్ఎస్ పార్టీ నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బంటు సందీప్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలకు పైగా స్వతంత్రంగా విద్యార్థుల సమస్యలే ఎజెండాగా పోరాటం చేశామని ఇక నుంచి కూడా విద్యార్థుల సమస్యలపై బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 420 వాగ్దానాలు ఇచ్చిందని వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ఫీజు రీయింబర్స్మెంట్ మంజూరు కాక ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు, అధ్యాపకులు, విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. భారత్ జోడోయాత్రలో భాగంగా హైదరాబాద్ చిక్కడపల్లి గ్రంథాలయాన్ని సందర్శించిన ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని, జాబ్ క్యాలండర్ ని విడుదల చేస్తామని హామీ ఇచ్చారని అది నేటికీ అమలు కాలేదని అన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎలుగూరి రాంబాబు గౌడ్, దేశగాని శ్రీనివాస్ గౌడ్, చెన్ను శ్రీనివాస్ రెడ్డి, మన్నె మధు నాయుడు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.




## లావణ్యఐ'కేర్‌హాస్పిటల్ ఆప్టికల్స్ ప్రారంబించిన పబ్బు రాజుగౌడ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డులో లావణ్య ఐ'కేర్ హాస్పిటల్%డ%ఆప్టికల్స్కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాటంరాజు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్ మాజీ కౌన్సిలర్ కంశెట్టి భాస్కర్ గుప్తా శైలజ మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ వీరమల్ల సత్తయ్య ల్యాబ్ టెక్నీషియన్ శివ చుక్క సుదర్శన్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం26 జూలై 2025



## జెల్ పల్లి మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగావినోద్ కుమార్

మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ చేతుల మీదుగా.. నియామక పత్రం జెల్ పల్లి ప్రజలకు న్యాయం చేస్తా యంజాల వినోద్ కుమార్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్లపల్లి మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా యంజాల వినోద్ కుమార్ నియామకం...మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోగల తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేసి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి చేతులా మీదుగా జల్పల్లి మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా యంజాల వినోద్ కుమార్ ని నియమించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో టీపీసీసి కార్యదర్శి దేపా భాస్కర్ రెడ్డి , మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ వత్తుల నారాయణ, సమన్వయకర్త, స్వర్ణగంటి సుభాష్, జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాంగిర్ భాయ్ , ఐఎన్టియుసి అధ్యక్షులు నవీన్ గౌడ్,జనరల్ సెక్రెటరీ భాను ప్రసాద్, తుక్కుగూడ మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పల రాజుగారు, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోల్లపల్లి కుమారస్వామి,వైస్ చైర్మన్ ఎర్ర సురేందర్,12 వార్డు సీనియర్ నాయకుడు పందెం కొండలు యాదవ్, జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు మాధవ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు




## కరీంనగర్ జిల్లాకమలదళంలో జాతీయ నాయకుల ఇద్దరు వర్గ పోరు తగ్గేదేలే

పోరుగడ్డ హుజురాబాద్ కమలంలో కాక ప్రజా గొంతుక న్యూస్ / హుజురాబాద్ ప్రతినిధి / రాజు యాదవ్ ఈటల రాజేందర్ గారితో బిజెపిలో చేరిన నాయకులకు పాత నాయకులు సమాచారం ఇవ్వకుండా దూరం పెడుతున్నారు. బండి సంజయ్ హుజురాబాద్ నియోజకవర్గానికి వచ్చినప్పటికీ కూడా ఈటెల రాజేందర్ వర్గాన్ని పిలవకపోవడం శోచనీయం ఈమధ్య కాలంలో కేంద్రమంత్రి బండి సంజయ్ జమ్మికుంట పర్యటలో భాగంగా ఈటల రాజేందర్ వర్గానికి సమాచారం ఇవ్వలేదు. అదేవిధంగా హుజురాబాద్ సైకిల్ పంపిణీ కార్యక్రమంలో బండి సంజయ్ పెద్ద ఎత్తున కార్యక్రమం చేసినప్పటికీ కూడా ఈటల వర్గాన్ని ఆహ్వానించకపోవడం బాధాకరంగా ఉందని వారు భావిస్తున్నారు. గతంలో ఈటెల రాజేందర్ హుజరాబాద్ నియోజకవర్గం లో 20 సంవత్సరాలుగా అలుపెరుగని సేవలు అందించారు ఈటెల రాజేందర్ గతంలో ఎంతోమంది నాయకులను జడ్పిటిసిలుగా,ఎంపీటీసీ మున్సిపల్ చైర్మన్గా గెలిపించిన ఘనత ఈటెల రాజేందర్ కు ఉంది. రాబోయే స్థానిక సంస్థలలో ఎన్నికలలో ఈటల రాజేందర్ కేడర్ కు ప్రజల్లో మద్దతు ఉంది కానీ బి ఫామ్ లు బండి సంజయ్, ఈటల రాజేందర్, వర్గానికి వస్తాయో క్యాడర్ అయోమయం గురి అవుతున్నారు. ఇద్దరు నాయకులు సమన్వయంతో గెలిచే అభ్యర్థికి బి ఫాములు ఇచ్చినట్లయితే బిజెపి నాయకులు నల్లరల మీద నడకే అని ప్రజలు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గం లో బిజెపి నాయకుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని వారు భావిస్తున్నారు. ఈటల రాజేందర్ ప్రజాబలం ఉన్న నాయకుడిగా మనందరికీ తెలిసిన విషయమే. బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. స్థానిక సంస్థల్లో ఏ నియోజకవర్గంలో అతని మార్కు చూయించుకుంటారో అర్థం కావడం లేదు. ఈటల రాజేందర్ కు హుజురాబాద్ నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పి నట్లయితే. ఐదు జెడ్పిటిసిలు రెండు మున్సిపాలిటీలు బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బిజెపి అధిష్టానం ఇద్దరు జాతీయ నాయకుల సమన్వయపరిచి హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.




## మహేశ్వరం గడ్డపై కాషాయం జండా ఎగరవేస్తాం

స్థానిక సంస్థ ఎన్నికలలో.. అత్యధిక సీట్లు గెలిచి తీరుతాం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గ పర్యటన లో తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావు... ఘన స్వాగతం పలికిన శ్రీరాములు అందెలస్థానిక సంస్థల ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటాం – ఎన్.రామచందర్ రావుతెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఎన్.రామచందర్ రావు తొలిసారి మహేశ్వరం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసి తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావుకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి పత్రిక సమావేశంలో ఎన్.రామచందర్ రావు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పేరుతో ముస్లింలకు కేటాయిస్తున్న రిజర్వేషన్ ఎత్తివేస్తే బిజెపికి ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని అలాగే జడ్పీ చైర్ పర్సన్ ని కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా ఏపీఎంసీ కన్వీనర్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి నూతనంగా నిర్మించినటువంటి ఏ.ఆర్.ఆర్ రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీరకర్ణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్, డివిజన్ అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి.

బిజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా,బొంగోనీ సురేష్ గౌడ్.మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై:25జనగామ నియోజక వర్గం మద్దూరు మండలం లో "స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాల" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి అధ్యక్షత వహించారు. మరియు నిర్వహించినటువంటి "స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల" లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.బొంగోని సురేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో బాగంగా వారు మాట్లాడుతూ, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని, మరియు గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, గ్రామాల అభివృద్ధి మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంత ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యుల, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ నుండి, జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బిజెపి కైవసం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాపాక బుచ్చిరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబెర్ కూరెళ్ల కిరణ్ గౌడ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కొండా నాగమణి, ప్రధాన కార్యదర్శులు బొంగోని బాలు, బియ్య రమేష్, సోగాలా మనోజ్, కృష్ణా రెడ్డి, చింతల రాజు, చందు, శ్రీకాంత్, పైస బాలకృష్ణ ముదిరాజ్, రాజు, బాబు బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫోరంను వినియోగించుకున్న కరెంట్ వినియోగదారులు....



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై:25 విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలపై మిర్యాలగూడ విద్యుత్తు కార్యాలయంలో ప్రత్యేక కోర్టు సిజిఎం మరియు మెంబర్ ఫైనాన్స్ సి.జి.ఆర్.ఎఫ్ – వన్ ఎస్ రామాంజ నాయక్ మరియు వెంకట.ఎన్.కె.కె. ఇండిపెండెంట్ మెంబర్ కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రేసల్ ఫోరం–వన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ విద్యుత్ కోర్టు ఉద్దేశం దీర్ఘకాలిక సమస్యలపై విద్యుత్ వినియోగదారులు వారికి కరెంటు సమస్యలు ఏవైతే ఉన్నాయో ఈ కోర్టు ద్వారా తెలియజేయడం వలన పరిష్కరిస్తున్నామని అదేవిధంగా మీ సమస్యలు ప్రతి సబ్ డివిజన్ కు ఒక సిఎస్సి కార్యాలయం ఉంటుంది మీరు ఎటువంటి విద్యుత్తు సమస్యలు ఫిర్యాదులు చేయవచ్చని మరియు మా ఫోరమ్ కు మెయిల్ ద్వారా కూడా తెలియచేస్తే మేము పరిష్కరిస్తామని తెలియజేస్తూ ఈరోజు రైతులు కరెంటు వినియోగదారులు భారీ ఎత్తున వచ్చి దరఖాస్తులు చేసుకోవడం వలన పరిష్కార మార్గం చూపుతోందని పత్రిక ద్వారా తెలియజేశారు కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ ఎం శ్రీనివాస చారి. ఏ.డి.ఈ లు తిరుపతయ్య కోడి రెక్క రవికుమార్, అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు రవీందర్ రెడ్డి. ఏఈలు రవీందర్ రెడ్డి, బాలు, శ్రీనివాస్, అమర్ సింగ్, శరత్ కుమార్, మణిదీప్, మహేష్, నాగరాజ్, హబీబ్,పాండురంగ తోట వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, ఉపేందర్, శ్రీనివాస్, షఫీ. సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి మారం శ్రీనివాస్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ తదితరులు ఉన్నారు



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేఅనిల్కుమార్ రెడ్డి

వలిగొండ జులై 25 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో పొద్దుటూరు ఏదుళ్ళగూడెం మాందాపురం నాతల గూడెం అక్కంపల్లి దాసిరెడ్డి గూడెం గ్రామాలలో శుక్రవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.చేశారు.

## బిజెపి సీనియర్ నాయకులు.. కాంగ్రెస్ పార్టీలో చేరిక

మాజీ సర్పంచ్. మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి దశరథ ఆధ్వర్యంలో.. కొర్ర రవి నాయక్ పార్టీలో చేరిక ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామం లో తీగలకుంట తండాకు చెందిన కొర్ర. రవి నాయక్, మాజీ సర్పంచ్. మాజీ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి దశరథ ఆధ్వర్యంలో... కాంగ్రెస్ పార్టీలో చేరారు.. రవి నాయక్ మాట్లాడుతూ... నేను ఒక్కడినే కాదు.. అతి త్వరలోనే నాతోపాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నాం అని తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు. హై స్కూల్ చైర్మన్, గాజులపల్లి నరసింహా. వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

సీఎం రిలీఫ్ ఫండ్... పేదోడికి అండ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జలపల్లి మున్సిపల్ లో చెన్నం పాండు సీఎం రిలీఫ్ ఫండ్ మహేశ్వరం కాంసెన్సీ ఇన్చార్జ్ కించన్న లక్ష్మారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు టిపిసి మాజీ సభ్యులైనటువంటి దేప భాస్కర్ రెడ్డి .అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మసూన రవికుమార్ మరి సీనియర్ నాయకులు పరమేష్ శాంతమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# 20 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం జూలై 25,ఎన్నో సంవత్సర కాలంగా ఉన్న డ్రైనేజీ సమస్యలను నేటితో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అని స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు.అభివృద్ధి పనులలో భాగంగా ఈరోజు రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 11 వ,12 వ బ్లాక్ లో జలమండలి విభాగాం ద్వారా కార్పొరేటర్ కృషితో సుమారు 20.00 లక్షలతో వేయనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మంజూరు అయ్యి స్థానిక బస్తీ వాసులతో,స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన కార్పొరేటర్ .జలమండలి మేనేజర్ లోకేష్,కాంట్రాక్టర్ కి రానున్న శ్రావణమాసం బోనాల లోపల త్వరత్వరగా పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించినా కార్పొరేటర్ .డ్రైనేజీ అనంతరం సీసీ రోడ్ కూడా వేయిస్తా అని హామీ ఇచ్చారు.వారితో ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్,మాజీ ఎఎంసీ డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్,కాంగ్రెస్ నాయకులు పీటర్,ఎల్వర్తి మల్లేశం,కాసాల వీరేశం,కాసాల సోమేష్,సామ్రాట్,ఎల్వర్తి బీరయ్య,ఊరెళ్ల సుధాకర్,కుమ్మరి రాజు,మల్లేష్,సంతోష్,వెంకటేష్,మల్లేష్ తదితరులు.




# వినియోగదారులకు వ్యాపారులు నాణ్యమైనవస్తువులువిక్రయించాలి

హుజూర్ నగర్ డివిజన్ వినియోగదారుల సంఘం కార్యదర్శి పందిరి యల్లారెడ్డిప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ డివిజన్ పరిధిలోని వ్యాపారులు వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు విక్రయించాలని హుజూర్ నగర్ డివిజన్ వినియోగదారుల సంఘం కార్యదర్శి పందిరి యల్లారెడ్డి వ్యాపారులకు సూచించారు.శుక్రవారం హుజూర్ నగర్ టీజేఏ ప్రెస్ క్లబ్ నందు ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వ్యాపార సంస్థల వారు అన్ని అనుమతులతో లైసెన్సులు తీసుకోవాలని కోరారు.ప్రతి షాపు యజమాని జీఎస్టీ లైసెన్స్ పొంది ఉండాలన్నారు.ప్రతి వినియోగదారునికి జీఎస్టీ బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.కల్తీ లేని వస్తువులను, ఆహార పదార్థాలను,నాణ్యమైన వస్తువులను మాత్రమే వినియోగదారులకు విక్రయించాలని యల్లారెడ్డి కోరారు.అదిక లాభాల కోసం ఆశపడి నకిలీ వస్తువులను విక్రయించినా నిల్వచేసిన వారిపై సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేసి చట్టప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేయించి సీజ్ చేయిస్తామని యల్లారెడ్డి హెచ్చరించారు అంతే కాకుండా జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ నందు కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు.



# వన మహోత్సవం నిర్వహించిన యూపీహెచ్సీ బృందం

ప్రజా గొంతుక న్యూస్ , జూలై 25/, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో పాత కొత్తగూడెం, రామవరంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు కలిసి ఈరోజు వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ రాకేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాంగణంలో మునగ మొక్కలను నాటారు.మునగ మొక్కలు పోషకాల గని అని, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని డాక్టర్ రాకేష్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పర్యావరణం, ఆరోగ్యం పట్ల అవగాహన పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇ. రాము, నర్సింగ్ ఆఫీసర్లు శంకరమ్మ, రాజేశ్వరి, ఫార్మసీ ఆఫీసర్ దిలీప్, పీహెచ్ఎం వి. శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ స్పందన, ఏఎన్ఎంలు పద్మశ్రీ, లక్ష్మి, కవిత, రాజేశ్వరి, తార, డీఈవో స్ఫూర్తి, సుదర్శనం తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారందరూ కలిసి మొక్కలు నాటడంలో భాగస్వాములయ్యారు.

# చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలుకు నోచుకోదా

దళితుల సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి లో ఉద్యమాలు చేపట్టాలి కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు ప్రజా గొంతుక న్యూస్, (జులై 25)సూర్యాపేట:




రాబోయే ఆగస్టు సెప్టెంబర్ నెలలో గ్రామ గ్రామాన దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్ర అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయి ఉద్యమాలు చేపట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారుశుక్రవారం సూర్యాపేట స్టార్ బాంకెట్ హాల్లో కెవిపిఎస్ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ కొలువుదీరి 18 నెలలు కావస్తున్న దళితులకు ఇచ్చిన ఏఒక్క వాగ్దానం అమలుకు నోచుకోలేదన్నారు. అంబేద్కర్ అభయహస్తం పేరిట 12 లక్షల రూపాయలు ఇస్తామన్న వాగ్దానం నీటి మూటగా మారిందన్నారు. చేవెళ్ల ఎస్సి ఎస్టీ డిక్లరేషన్ లో దళిత గిరిజనులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదని చెప్పారు. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ హంగు ఆర్భాటాలతో వారి పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ప్రకటించారని ఇప్పుడు ఎందుకు ఊసేత్తడం లేదనీ ప్రశ్నించారు.రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. పెరిగిన మెస్ ఛార్జీలు విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయట్లేదన్నారు.హాస్టల్లల్లో అద్దెఅభవనాల అద్దె కూడా చెల్లించలేదని చెప్పారు.బెస్ట్ అవైలేబుల్ స్కీం ను సజావుగా కొనసాగించాలనీ, ఆ పాఠశాలలకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు 154 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాజీవ్ యువవికాస కింద16 లక్షల మంది నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకున్నారని కేవలం అధికార పార్టీ అనుయాయులకే ఈ పథకం కట్టబెట్ట వద్దన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కూడా పారదర్శకంగా అమలు చేయాలన్నారు ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే కట్టబెడుతున్నారని విమర్శించారు కెవిపిఎస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారానికి రాజీలేని సమరశీల ఉద్యమాలు నిర్మించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసేంతవరకు కాంగ్రెస్ తో దళితులు తాడోపేడో తేల్చుకోవాలని పిలుపునిచ్చారు గ్రామసీమల్లో ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల దళితులు విష జ్వరాల బారిన పడుతున్నారని ప్రభుత్వం ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్యం అందించాలని చెప్పారు రాష్ట్రంలో జరుగుతున్న కుల దురహంకార హత్యలను అరికట్టడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతుందన్నారు ఇటీవల జగిత్యాల జిల్లా వెల్గటూరులో దళిత యువకుడి హత్య అమానవీయమైన కిరాతకమైన హత్య అన్నారు .ప్రభుత్వం తక్షణమే స్పందించి కుల దృహంకారులందర్నీ అరెస్టు చేయాలని కులాంతర వివాహితుల రక్షణ చట్టం కోసం ప్రభుత్వం తక్షణమే అసెంబ్లీ సమావేశం నిర్వహించి చట్టం చేయాలన్నారు కెవిపిఎస్ కార్యకర్తలు ఆగస్టు సెప్టెంబర్ నెలలు దళితవాడల్లో సమస్యల పరిష్కారానికి ఉద్యమాల నిర్మాణానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యాపేట జిల్లా కార్యదర్శి కోట గోపి రాష్ట్ర నాయకులు నందిపాటి మనోహర్ ఎం ప్రకాష్ కరత్ మంద సంపత్ తిప్పారపు సురేష్ దుర్గం దినకర్ బోట్ల శేఖర్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు జిల్లా నాయకులు పిండిగ నాగమణి టేకుల సుధాకర్ నందిగామ సైదులు, దేవరకొండ యాదగిరి, బొడ్డుపల్లి వెంకటరమణ, ఇరుగు రమణ,డి దుర్గారావు,రవి,వెంకటేశ్వర్లు, ఏసు తదితరులు పాల్గొన్నారు



# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి తెలంగాణ రథసారథి ఎన్ రామచందర్ రావు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ గ్రామంలో అతి ప్రాచీన దేవాలయం అయినటువంటి స్వయంభు శ్రీ పద్మావతి అలవేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బిజెపి చీఫ్ రామచందర్ రావుకి వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు బ్రాహ్మణ సంఘం నాయకులు చక్రవర్తుల జగన్మోహన చార్యులు, మంగ రాఘవరావు, మదన్మోహన చార్యులు, ప్రమోద్, భువన చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా స్వేచ్ఛను హరిస్తున్న కాంగ్రెస్,

కార్యకర్తలకు అండగా నిలవడం ద్వారా పార్టీపట్ల విశ్వాసం పెరుగుతుంది మాదిరి ప్రిథ్వీరాజ్ , శశిధర్ గౌడ్ (నల్లబాలు) కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిషోర్ పటాన్చెరు జూలై 25 సోషల్ మీడియాలో రేవంత్ సర్కార్పై వ్యతిరేకంగా పోస్ట్ పెట్టినందుకుగాను అక్రమంగా అరెస్టయిన నల్ల బాలు శశిధర్ గౌడ్ను పరామర్శించేందుకు బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఆయన గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శశిధర్ గౌడ్, వారి కుటుంబ సభ్యులతో కేటీఆర్ ప్రత్యేకంగా మాట్లాడారు.ప్రజా స్వేచ్ఛను హరించేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని తీవ్రంగా విమర్శించిన కేటీఆర్... “ప్రజల గొంతు నొక్కే విధంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తోంది. ఇది ప్రజాస్వామ్యానికి తగదు” అని పేర్కొన్నారు.శశిధర్ గౌడ్కు ధైర్యం చెబుతూ, ఆయనతో పాటు కుటుంబానికి ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. “న్యాయం మీవైపే ఉంది, దుర్మార్గాన్ని ఎవరు సహించరు అని ఓదార్చారు ” అంటూ కార్యకర్తల మనోధైర్యాన్ని పెంపొందించేలా కేటీఆర్ ప్రేరణనిచ్చారు.ఈ ఘటనపై బిఆర్ఎస్ గట్టి స్పందన తెలపడం, కార్యకర్తలకు అండగా నిలవడం ద్వారా పార్టీపట్ల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసినట్లయ్యింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ ,, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి , సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ , రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య , నియోజకవర్గ స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ పై అసత్య ప్రచారాలు చేస్తున్న మంత్రి వివేక్ పిఏ రమణా రావు పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శుక్రవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో చెన్నూర్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ టిఆర్ఎస్ నాయకులతో కలిసి దళిత నాయకుల పై అసత్య ఆరోపణలు చేస్తూ,బురద చల్లే ప్రయత్నం చేస్తున్న అగ్రకులానికి చెందిన దళిత మంత్రి వివేక్ వెంకటస్వామి పిఎ రమణా రావుపై వెంటనే కేసు నమోదు చెయ్యాలని హౌస్ ఆఫీసర్ కి ఫిర్యాదు చేసినారు అనంతరం మీడియాతో మాట్లాడుతూదళిత సంఘాలను ఎవవేసి మంత్రి పదవి సంపాదించుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి దళితులపై అగ్రకులాల వారితో ఇలాంటి అసత్యపు ప్రచారాలు చేయించడం యావత్ దళిత సమాజానికే సిగ్గుచేటు అని అన్నారు.గతంలో పేపర్ కట్టింగ్స్ ఫార్వర్డ్ చేసినందుకు బీఆర్ఎస్ కార్యకర్తల పైన కేసులు నమోదు చేసిన పోలీస్ శాఖ వారు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూస్తామని ఒక్కవేల మంత్రి అధికారానికి తలొగ్గి తగు న్యాయం చెయ్యక పోతే రామగుండం సిపి కి కంప్లైంట్ ఇచ్చి పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.దళితుల పై జరిగుతున్న దాడులను ఆపాల్సిన స్థానంలో ఉండి మంత్రి వివేక్ వెంకటస్వామి అగ్రకులాలకు కొమ్ము కాస్తూ తన పిఏలతో దళితులపై కక్షపూరితంగా అసత్యపు ప్రచారాలు చేయించడం బాధాకరమని ఇలాంటి సంఘటనలు మరల జరిగితే తగిన బుద్ధి చెబుతాము అన్నారు. మంత్రి వివేక్ వెంకట స్వామికి చేతనైతే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కంటే ఎక్కువ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని, ఎన్నికల సమయంలో తన ఇచ్చిన సొంత మేనిఫెస్టో అమలు అయ్యేటట్టు చూడాలి. మీడియా చేతిలో ఉందని దళితులపై అసత్యపు ప్రచారాలు చేస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ సీనియర్ నాయకులు రామిడి కుమార్,గడ్డం రాజు,ఆర్నే సతీష్,మాజీ కౌన్సిలర్ ఓదేలు యువ నాయకులు కరుణాకర్, అరుణ్ రిషి,దేవి సాయి, నాస్పురి శివ, మణికుమార్, చంద్ర కిరణ్, దినేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం26 జూలై 2025



# “మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చందా గోపీ నియామకం”

ప్రజాగొంతుక/ కేసముద్రం/ జూలై /25 వేములవాడశ్రీ రాజరాజేశ్వరి కన్వెన్షన్ హాల్ లోమున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సర్దార్ పుట్టం పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించిన మున్నూరు కాపుల ఆత్మగౌరవ తొలి కార్యచరణ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం మున్నుకాపు సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని నియమించారు.ఈ సందర్భంగా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన చందా గోపిని మున్నూరుకాపు సంఘం రెండవసారి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సర్దార్ పుట్టం పురుషోత్తం, నియామక పత్రం అందచేసారు.మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా చందా గోపి మాట్లాడుతూ తనను ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సర్దార్ పుట్టం పురుషోత్తం, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్ , మానుకోట జిల్లా అధ్యక్షుడు నీలం శ్రీనివాస్ , జిల్లా ముఖ్య సలహాదారు తుంపిళ్ల శ్రీనివాస్, జిల్లా ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మున్నూరు కాపు అభివృద్ధికి కృషి చేస్తానని ,తనను ఎన్నుకుని కులానికి మరింత సేవ చేసే అవకాశం కల్పించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని వివరించారు.

# బాల్క సుమన్ పై ఆ సత్య ప్రచారాలు చేస్తున్న మంత్రి వివేక్ పిఏ రమణా రావు పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శుక్రవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో చెన్నూర్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ టిఆర్ఎస్ నాయకులతో కలిసి దళిత నాయకుల పై అసత్య ఆరోపణలు చేస్తూ,బురద చల్లే ప్రయత్నం చేస్తున్న అగ్రకులానికి చెందిన దళిత మంత్రి వివేక్ వెంకటస్వామి పిఏ రమణా రావుపై వెంటనే కేసు నమోదు చెయ్యాలని హౌస్ ఆఫీసర్ కి ఫిర్యాదు చేసినారు అనంతరం మీడియాతో మాట్లాడుతూదళిత సంఘాలను ఎవవేసి మంత్రి పదవి సంపాదించుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి దళితులపై అగ్రకులాల వారితో ఇలాంటి అసత్యపు ప్రచారాలు చేయించడం యావత్ దళిత సమాజానికే సిగ్గుచేటు అని అన్నారు.గతంలో పేపర్ కట్టింగ్స్ ఫార్వర్డ్ చేసినందుకు బీఆర్ఎస్ కార్యకర్తల పైన కేసులు నమోదు చేసిన పోలీస్ శాఖ వారు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూస్తామని ఒక్కవేల మంత్రి అధికారానికి తలొగ్గి తగు న్యాయం చెయ్యక పోతే రామగుండం సిపి కి కంప్లైంట్ ఇచ్చి పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.దళితుల పై జరిగుతున్న దాడులను ఆపాల్సిన స్థానంలో ఉండి మంత్రి వివేక్ వెంకటస్వామి అగ్రకులాలకు కొమ్ము కాస్తూ తన పిఏలతో దళితులపై కక్షపూరితంగా అసత్యపు ప్రచారాలు చేయించడం బాధాకరమని ఇలాంటి సంఘటనలు మరల జరిగితే తగిన బుద్ధి చెబుతాము అన్నారు. మంత్రి వివేక్ వెంకట స్వామికి చేతనైతే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కంటే ఎక్కువ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని, ఎన్నికల సమయంలో తన ఇచ్చిన సొంత మేనిఫెస్టో అమలు అయ్యేటట్టు చూడాలి. మీడియా చేతిలో ఉందని దళితులపై అసత్యపు ప్రచారాలు చేస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ సీనియర్ నాయకులు రామిడి కుమార్,గడ్డం రాజు,ఆర్నె సతీష్,మాజీ కౌన్సిలర్ ఓదేలు యువ నాయకులు కరుణాకర్, అరుణ్ రిషి,దేవి సాయి, నాస్పురి శివ, మణికుమార్, చంద్ర కిరణ్, దినేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి బంధంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ఇల్లులను ఏ ఈ డి ఈ సెక్రటరీ గార్లతో కలసి సందర్శించిన దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి గారు, వెంకటాపురం మాజీ సర్పంచ్ ఇంగోలి రాజేశ్వర్ రావు , దుగ్గొండి మాజీ సర్పంచ్ ఏర్రల్ల బాబు , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాధం రమేష్ , గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు





# సామాజిక న్యాయం కోసం సమైక్యత గొంతు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 25 (ప్రజాగొంతుక) : కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు,సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సమక్షంలో ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో నిర్వహించిన ‘భాగీదారీ న్యాయ’ సమ్మేళనంలో తదితర డివిజన్ ల కార్పొరేటర్లతో శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కామెంట్స్ అణగారిన వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక అభ్యున్నతి కోసం అవశ్యకత, బలమైన శక్తివంతమైన ఓబీసీ ఉద్యమంపై సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. బీసీ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించి.. 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్. ఓబీసీల అభివృద్ధి కోసం మాట్లాడే ప్రతి గలం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ బీసీ ముఖ్య నేతలు, డీసీసీ అధ్యక్షులు, బీసీ సంఘాల ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ,సీసీ రోడ్డు,ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి వినతి

శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 25 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని గోపనపల్లి మంజీర డైమండ్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంజీర డైమండ్ హైట్స్ ప్రాంతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని, మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని, పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ మేరకు కార్పొరేటర్ స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. మంజీర డైమండ్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూగర్భడ్రైనేజీ సీసీ రోడ్డు, మరియు ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం వ్యవస్థ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను మరియు రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని, మంజీర మంచి నీటి వసతిని మెరుగుపరుస్తామని, దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి కాలనీ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు. పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మంజీర డైమండ్ హైట్స్ కాలనీ వాసులు పి ఆర్ రావు, అతుల్, సత్యనారాయణ, రెడ్డి, ఫణి, వెంకటేష్, అర్జున్, వరుణ్, సత్యనారాయణ, ప్రవీణ్, సుందర చారి, సీనియర్ నాయకులు శేఖర్ సుమన్, తిరుపతి, స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వానకాలంలోనూ కరెంట్ సమస్య రానివ్వం:మాజీ ఎమ్మెల్యే

విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్ల కొరతను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నేత

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలో.. వర్షాకాలంలోనూ విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.తుక్కుగూడ కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కేఎల్ఆర్ ను కలిసి కరెంట్ మరియు ట్రాన్స్ఫార్మర్ల సమస్యలను వివరించారు.వెంటనే స్థానిక విద్యుత్ అధికారులతో మాట్లాడి... ఢిల్లీ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు కిచ్చెన్న.నియోజకవర్గంలో ఎక్కడా రైతులు, గృహ వినియోగదారులకు కరెంట్ సమస్య లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు.ఇప్పటికే గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తూ... ఒక్కో ఇంటికి నెలకు కనీసం రూ. వెయ్యి ఆదా చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.





# శ్రీశ్రీశ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతి స్వామి ఆశీస్సులు తీసుకున్న మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 25 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని, దేవాలయ సముదాయంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతి స్వామి వారిని, ఉత్తర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వాత్మా నందేంద్ర సరస్వతి స్వామి వారిని మర్యాద పూర్వకంగా కలిసిన ఐటీ, పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, మిరియాల రాఘవ రావు, సుభాష్, సుప్రజ ప్రవీణ్, ఉరిటీ వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ


శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 25 (ప్రజాగొంతుక) : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా చందానగర్ డివిజన్ పరిధిలోని విశ్వేశరయ్య కాలనీ, సాయి నగర్ కాలనీలలో ముంపు ప్రాంతలలో కలిగే సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి పర్యటించి, పరిశీలించి, సహాయక చర్యల్లో ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అందరు వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని అప్రమాత్రంగా ఉండలని, అత్యవసర పరిస్థితి తప్ప ఇంటి నుండి బయటకు రావొద్దు అని, ప్రతి ఒక్కరు కనీస స్వీయ రక్షణ చర్యలు పాటించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. వాతావరణ శాఖ సూచన ల మెరకు అప్రమత్రంగా ఉండలని ఎడతెరిపి లేకుండా కురుస్తున్నా భారీ వర్షాల కారణంగా, ప్రజలు, ప్రతి కాలనీ వాసులు, తమ ఇండ్ల నుంచి ఎవరు బయటకి రావొద్దు అని, అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం... లావణ్య జగన్

అన్ని స్థానాల్లో గెలుపొందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలి గెలిపే లక్ష్యంగా ఈ క్షణం నుంచే పని చేద్దాం బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళ ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని.. మున్సిపాలిటీలు %ఽ% మహేశ్వరం మండలం కందుకూరు మండలం సరూర్నగర్ మండలం ఈ యొక్క మండల కేంద్రాలలో మహిళలు తమ వంతు పాత్ర నిర్వహించాలని ఇప్పటి నుండే ప్రజలలో మమేకమై తిరుగుతూ.. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటి. మనం అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో ఏం చేశాం అనే విషయంపై ప్రజలలోకి తీసుకెళ్లి స్థానిక సంస్థ ఎన్నికలలో మహిళలు ఎక్కువ స్థానాలు గెలుపొందాలని లావణ్య జగన్ నియోజకవర్గం ప్రజలకు పిలుపునివ్వడం జరిగింఢు



# ఎడతెరిపి లేని వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పచ్చిపాల వేణు యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (జులై 25)సూర్యాపేట:మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తున్న దృష్ట్యా నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిపాల వేణు యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మట్టి మిద్దెలు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మరియు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,చెరువు పరివాహక ప్రాంతంలో నీటిలోకి ఎవరు వెళ్లొద్దు పశువుల సైతం నీటిలోకి తీసుకెళ్లకుండా జాగ్రత్త వహించాలి , విద్యుత్ స్తంభాలకు ట్రాన్స్ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు వాటి దగ్గరకు వెళ్ళొద్దన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం26 జూలై 2025



# ఉచిత వైద్య శిబిరం

ప్రజా గొంతుక జూలై 25 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంగపేట ములకలపల్లి మండలం డాక్టర్ కృష్ణ దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో పి హెచ్ సి పరిధిలోని రేగులకుంట,నల్లముడి గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు ఏనబై మంది ప్రజలు ఈ హెల్త్ క్యాంప్ లో ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగిందని.సీజనల్ గా వచ్చే జలుబు,జ్వరాలు అలాగే బీపీ వంటి సమస్యల ఉన్నవారు ఈ క్యాంపులో పాల్గొన్నారు.జ్వర పీడితులు కు మలేరియా మరియు డెంగ్యూ టెస్టులు నిర్వహించడం జరిగినది అని. హెల్త్ క్యాంప్ అనంతరం గ్రామంలో ఆశాలు,సిస్టర్లు,అలాగే డాక్టర్,సిబ్బంది కలిసి ఇంటింటికి తిరిగి ఇండ్ల పరిసరాలలో నీరు నిల్వ ఉండే చిన్న చిన్న పాత్రలను గమనించి ఇంటి యజమానులకు అలా నీరు నిల్వలు ఉండకుండా చూసుకోవాలి అని నీరు నిలవ ఉండటం వల్ల కలిగే నష్టాలను వివరించడం జరిగింది. గ్రామంలో ఇంటింటికి తిరిగి జ్వరాల సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ దీపక్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ జ్వరాలు ప్రారంభమవుతాయని ప్రజలు తగు జాగ్రత్తగా ఉండాలని,ఇంటి చుట్టుపక్కల పరిసరాలలో చిన్నచిన్న పాత్రాలు నిరుపయోగంగా ఉన్న డబ్బాలలో టైర్లు కొబ్బరి బొండాలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండి దోమలు పెరగడానికి ఆస్కారం ఉంటుందని కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,గ్రామంలో నీళ్లు నిలబడకుండా చూసుకోవాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వర్షాలు నేపథ్యంలో ప్రజలు కాశి చల్లార్చిన నీరు తాగాలని సూచించారు.వారంలో ప్రతి శుక్రవారం నీరు నిల్వ ఉంచుకునే తొట్ల ను శుభ్రం చేసుకోవాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ శ్రీకృష్ణ,ధనలక్ష్మి,ఏఎన్ఎం ప్రియాంక,హెల్త్ అసిస్టెంట్ హనుమంతరావు ఆశాలు పాల్గొన్నారు.

# శభాష్ కానిస్టేబుల్హనుమంతుఅంటున్నగ్రామస్తులు

**ప్రజా గొంతుక న్యూస్ జూలై 25 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



(చుంచుపల్లి) అతను అంతరిలా చూస్తూ వెల్లిపోలేదు.... వ్యవస్థలోని లోపాలపైన విమర్శించుకోకుండా తన వల్ల అయిన సహాయం చేసి ఎవ్వరూ కూడా ప్రమాదాలభారీన పడి క్షతగాత్రులు కావద్దని భావించాడు. వెంటనే తాను డ్యూటీలో చేరినప్పుడు చేపించిన ప్రతిజ్ఞ తకు గుర్తుకు వచ్చింది. జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రమాద ప్రాంతమని తెలిపేలా తనకు అందుబాటులో ఉన్న జెండా తోరణాలను సేకరించి గోతి చుట్టూ కట్టి తన వృత్తి ధర్మాన్ని నిలుపుకున్నాడు కానిస్టేబుల్ హనుమంతరావు. వివరాలు ఇలా ఉన్నాయి. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ పరిధిలో ప్రగతి వనంవద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా రోడ్డుకు రెండువైపులా గోతులను తొవ్వారు కాని గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పనులు నిలిచిపోయాయి. గోతుల్లో నీరు చేరింది. అవి గోతుల్లా లాగా అగుపడకుండా నీటితో రోడ్డుకు సమాంతరంగా మారడంతో రాత్రి వేళల్లో తెలియని వ్యక్తులు రోడ్డు అనుకొని గోతిల్లో పడితే వాహనదారులు క్షతగాత్రులు అవుతారు. ప్రమాద తీవ్రత ఎక్కువ అయితే చనిపోయే ప్రమాదం ఉంది. ప్రమాద బారిన పడితే ఒక కుటుంబం పరిస్థితి ఏమిటి అని, జరగరానిది జరిగితే కుటుంబానికి జరిగే లోటును పూడ్చలేమని భావించి. ఇది ప్రమాద ప్రదేశం అని తెలిపేలా వర్షంలో తడుస్తూ తమకు దగ్గరలోని కిందపడి ఉన్న ఒక పార్టీకి చెందిన తోరణాన్ని అతడు, అతని స్నేహితులు, మునవర్, ఈశ్వర్ సహాయంతో ఆ తోరణాలను పనిప్రదేశం చుట్టూ కర్రను పాతి ప్రమాద సూచకగా తెలిపే విధంగా ఏర్పాటుచేశాడు. గతంలో కూడా హనుమతరావు రాత్రి డ్యూటీని ముగించుకొని రుద్రంపూర్ తన ఇంటికి వస్తున్న క్రమంలో హెడ్ ఆఫీస్ వద్ద ద్విచక్ర వాహనదారుడు ప్రమాదంలో గాయపడిన కొట్టుకుంటూ ఉంటే అందరూ చూస్తూ వెల్లిపోయారు కానీ హనుమంతు వ్యక్తిని వెంటనే ఆసుపత్రిలో చేర్చి ప్రాణదానం చేసిన సంఘటన కూడా ఉంది. హనుమంతు అతని మిత్రులుచేసిన పనిని గ్రామస్థులు అభినందించారు.



## సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యల

# పై ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 25 (ప్రజాగొంతుక) : హఫీజ్ పేట్ డివిజన్ సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు సమస్యలపై ఎమ్మెల్యే గాంధీ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రహరీ గోడ, విధి దీపాలు, సీసీ రోడ్లు, మంచినీటి బోరు ఏర్పాటు ఏర్పాటు చేయాలనీ కోరారు. దీనిపై ఎమ్మెల్యే గాంధీ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలో కాలనీలో పర్యటిస్తానని, మౌలిక వసతులు కల్పిస్తామని, రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. చిన్న సమస్య అయినా తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సుదేశ్ కుమార్, ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్, సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగిస్తాము

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై:25 నల్గొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పై గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.ఆయా గ్రామపంచాయతీల వారిగా నిర్వహించిన సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జాబితాలో



ఎవరైనా అనర్హులు ఉన్నట్లయితే అందుకు బాధ్యులైన వారిని అవసరం అయితేప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు.ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా తయారీలో గ్రామపంచాయతీ కార్యదర్శులు సీరియస్ గా తీసుకోవాలని ,అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదటే ఇందిరమ్మ ఇండ్లకు సిఫారసు చేయాలన్నారు. ఎల్ 3 నుండి ఎల్ 1 కు వచ్చి మంజూరైన ఇండ్లను తక్షణమే గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. డిండి మండలంలో ఎల్ 3 జాబితా పై మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి కొత్త జాబితాను రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇల్లు మంజూరై కట్టుకునేందుకు ఆర్థిక పరిస్థితి బాగాలేని మహిళలకు స్వయం సహాయక మహిళ సంఘాల నుండి రుణమిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అలాంటి వారి జాబితాను తక్షణమే సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఇల్లు మంజూరైనప్పటికి నిర్మించుకునేందుకు ఇష్టం లేనివారి నుండి స్పష్టంగా ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు .ఖ



# శివాలయంలో శ్రావణమాసం పూజలు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట/ ప్రతినిధి/ రాజు యాదవ్

జమ్మికుంట బొమ్మల గుడి శివాలయంలో మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా అతి పురాతణమైన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మలగుడి లోభక్తులు మహిళలు మరియు అన్నపూర్ణ సేవా సమితి %డ% భవాని భజన మండలి మహిళ లు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వార్లకు ఓడి బియ్యం సమర్పించిన్నారు మహాదేవునికి పంచామృతాలతో అభిషేకం చేశారు సాయంత్రం అమ్మవారికీ ప్రీతి పాత్రమైన కదంబ పుష్పాలతో అమ్మవారికి అష్టోత్తరంతో కదంబ పుష్పాలు సమర్పించారు మహిళలు లలితా సహస్ర నామ స్తోత్రం మరియు విష్ణు సహస్రనామం మరియు శివ చాలీసా పారాయణం చేశారు తదనంతరం భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ గారు తీర్థ ప్రసాద వితరణ చేశారు

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. నోముల భగత్ కుమార్.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేసిందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు శుక్రవారం మండలంలోనిచామలేడు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పేద ప్రజల సమస్యలను అడిగి



తెలుసుకున్నారు గుర్రంపోడ్ మండలంలో అర్హులైన నిరుపేదలకు 150 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం లో నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లులు రాలేదు అన్నారు ప్రతి గ్రామం లో మొదట అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలన్నారు బిఆర్ఎస్ పార్టీ పక్షాన అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కి, స్థానిక ఎమ్మెల్యేకి రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఓపెన్ గా ఉత్తరం రాస్తమన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం నాట్లకు- నాట్లకు మధ్య రైతుబంధు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకు-ఓట్లకు మధ్య రైతుబంధు వేస్తుందిన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు గతంలో మేము అవలంబిస్తే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడానికి భయపడేవారన్నారు గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిజాయితీగా ఎవ్వరికి ఇబ్బంది కలుగకుండా పార్టీ లకు అథితంగా నేరుగా ప్రజలకు అందించిన నాయకుడు కేసీఆర్ అన్నారుగ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లేదన్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతి రావు, మాజీ కార్యదర్శి రామగిరి చంద్రశేఖర రావు, సిరాజ్, వెంకటయ్య, గణేష్, కమల్ల రాములు, వెంకటేశం, తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెలుగు శంకర్,రామారావు, గోపాల్ రెడ్డి, శ్రీను, సిరాజు,మారేపాక వెంకటయ్య, నగేష్, గిరి,రవీందర్ రెడ్డి, లింగ య్య తదితరులు పాల్గొన్నారు..

# మర్రిగూడెం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పై చర్య తీసుకోండి.

మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్. (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య): అవినీతి అక్రమాలకు అండగా మారింది మర్రిగూడ మోడల్ స్కూల్ వాలకం ప్రభుత్వం నుండి అభివృద్ధి నిధులు ఎన్ని వచ్చినా కోతుల మాలలతో నిండిన నీరే కనపడుతుంది తప్ప అభివృద్ధి పనులు జరగలేదని తెలుస్తుంది. టాయిలెట్స్ కోసం చిన్నారులు అవస్థలు పడుతున్న తీరు పాఠశాలలో ఇబ్బంది మారింది .పాఠశాల అభివృద్ధికి కరువై అవినీతికి లోనవుతుందని అనేక ఆరోపణాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీపీ బిఆర్ ఆర్.ఎస్ పార్టీ నాయకులు అనంతరాజు గౌడ్ డైరెక్టర్ పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ సమగ్ర శిక్ష తెలంగాణ ఈ నవీన్ నికోలస్ ఐపీఎస్ కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో పలు అంశాల గురించి జరిగిన అక్రమాల గురించి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ నందు పరిశుభ్రత కరువైందని టాయిలెట్ సూచి శుభ్రత లేకుండా పోయిందన్నారు మధ్యాహ్నము పిల్లలకు పెట్టే సన్న బియ్యం పక్కదారి పడుతుందని గతంలో ప్రిన్సిపాల్ పై ఇదే తంతు ఆరోపణలు వచ్చి ఉన్నంత అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రిన్సిపాల్ గా రాకముందు స్కూల్ ఖాతాలో 40 లక్షల రూపాయలు ఉన్నాయని వాటిని లెక్క పాత్రలు లేకుండా భస్మం చేసిందన్నారు. నాలుగు లక్షల సిపిఎస్ ఇంట్రెస్ట్ డబ్బులకు పంగనామాలు పెట్టిందన్నారు. స్కూల్ నందు పాత సామాన్లు తదితర వస్తువులను ప్రైవేటు వ్యక్తులకు అమ్మకానికి పెట్టడంతో స్థానిక విలేకరులు ఆ దారుణానికి అడ్డుగా నిలవడంతో ప్రభుత్వ వస్తువులను ఆపగలిగారు అన్నారు .90,000 వేల రూపాయలుస్కావెంజర్ వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిందని తెలిపారు. ఒకేషనల్ ట్రైనర్ గా పనులు చేయని ఓ వ్యక్తికి జీతాల పేరుతో ప్రభుత్వ సొమ్మును లూటీ చేసిందని ఆరోపించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో 11 లక్షలకు బోడి గుండు కొట్టిందని ఇప్పటివరకు అటువంటి అభివృద్ధి పనులు ఏవి కూడా జరగలేదని చెప్పుకొచ్చారు. ప్రశ్నించిన విలేకరులపై బెదిరింపులకు పాల్పడుతూ తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రచ్చకిత్తానని అనడం పరిపాటిగా మారిందన్నారు. నన్నేం చేయలేరు ఉన్నంతస్థాయి అండకొండ నాకు కొండంత ఉందని కొసకిరి మాటలతో అవినీతి అక్రమాలు చేసిందన్నారు. ప్రిన్సిపల్ చదువుపై అనేక అనుమానాలు ఉన్నాయని ఆమె సర్టిఫికెట్లను సంబంధిత అధికారులు వెరిఫై చేయాలన్నారు. వెంటనే సంబంధిత అంశాలపై పూర్తి విచారణ చేసి తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ సొమ్మును రికవర్ చేయాలని ఫిర్యాదులో పొందపరిచారు. ఈ అంశాలపై స్పందించి అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన అనంతరాజు గౌడును మండల ప్రజలు అభినందించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎమ్మెల్యే పేరు చెప్పి అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు

అర్హులైన మాకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి అనర్హులను సిఫార్సు చేస్తున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రజా గొంతుక జూలై 25 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి అర్హులైన మాకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా ఇందిరమ్మ కమిటీ వారు అనర్హులను లబ్ధిదారులు గా సిఫార్సు చేస్తున్నారని మాదారం గ్రామపంచాయతీ లోని సత్యంపేట గ్రామ గిరిజన మహిళలు వాపోయారు.ఇందిరమ్మఇండ్ల ఎంపికలో మొదటివిడత లో మా పేర్లు ఎందుకు ఎంపిక చేయలేదని అడుగగా రెండవ లిస్టులో మిమ్ములను ఎంపిక చేస్తాం అని చెప్పి రెండవ విడతలో కూడా మా పేర్లు ఎంపిక చేయకుండా అనర్హలను ఎంపిక చేశారాని మండిపడుతున్నారు.ఎంపిక చేసిన పేర్లు ఎంక్వయిరీ పారదర్శకంగా జరపాలని



అనర్హుల పేర్లను లిస్ట్ నుంచి తొలగించి అర్హులకు ఇల్లు ఇవ్వాలని సత్యం పేట గ్రామానికి చెందిన మహిళలు సడియం సుభద్ర,సున్నం నాగమణి,మడివి వెంకటరమణ,కట్టం వెంకటలక్ష్మి,కాకా సీత,కట్టం కుమారి,స్వప్న,బేబీ లు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కోరారు.ఎంక్వయిరీ ఆఫీసర్ ని వివరణ అడిగితే సరైన సమాధానం చెప్పకపోవడం తో మరింత గందరగోళం ఏర్పడి ఇక ఎప్పటికి మాకు ఇండ్లు రావని ఆందోళనలో ఉండిపోయామని మండిపడుతున్నారు స్థానిక అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్పందించి వెంటనే అనర్హులను తొలగించి అర్హులైన మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని వేడుకుంటున్నా సదురు మహిళలు.

# అంబేద్కర్ యువసేన లోగో ఆవిష్కరణ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి (గ్యాదే నవీన్):హనుమకొండ హరిత కాకతీయ హెూటల్లో మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎంజేఫ్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,టీ9 న్యూస్ ఛానల్ సీఈఓ జిల్లా రమేష్ బాబు ముఖ్యఅతిథిగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువసేన లోగోను ఆవిష్కరించడం జరిగింది.అంతకంటే ముందు అతిథులు జిల్లా రమేష్ బాబు,బస్కే నాగరాజు,వనం







మహేందర్,జన్ను అనిల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. జిల్లా రమేష్ బాబు మాట్లాడుతూ...ఈ సమాజంలో అంబేద్కర్ ని కేవలం కొన్ని కులాలకు మాత్రమే ఆపాదించి మాట్లాడుతున్నారని ఆ భావన తప్పని అంబేద్కర్ దేశంలో ఉన్న అన్ని కులాల వారికి అన్ని మతాల వారికి సమాన హక్కులు కల్పించాడని అంతేకాకుండా మహిళలకు కూడా అనేక హక్కులు కల్పించి ఒకానొక సమయంలో హిందూ కోడ్ బిల్లు అమలు పరచకపోయేసరికి తన న్యాయశాఖ పదవికి రాజీనామా చేసిన మహానుభావుడు అని అంతేకాకుండా ఒక వ్యక్తి 300 సంవత్సరాలు బతికితే సమాజానికి ఎలాంటి మంచి చేయగలుగుతాడో ఆ మంచిని కేవలం అంబేద్కర్ గారు 40 సంవత్సరాలలోనే చేసిన మహానుభావుడని నవభారత నిర్మాత అని కొనియాడారు.అలాంటి గొప్ప వ్యక్తి యొక్క పేరుతో ఏర్పరిచిన ఈ యువసేనను భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని అంతేకాకుండా సమాజంలో మంచి మంచి కార్యక్రమాలు చేయాలని కూడా నూతనంగా ఏర్పాటు అయిన యువసేనకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు బస్కే కరుణాకర్ మరియు సిద్ధార్థ మరియు యువత పాల్గొని విజయవంతం చేశారు.

# కోర్టుల్లోసిబ్బందికొరతను తీరుస్తా

సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ న్యాయస్థానాలలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నట్లుగా గుర్తించానని నూతన సిబ్బందిని కేటాయించి ఆ సమస్యను త్వరలోనే తీరుస్తానని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఆమె హుజూర్ నగర్ కు వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘన స్వాగతం



పలికి తదుపరి నిర్వహించిన పరిచయ కార్యక్రమ సభ లో ఆమె మాట్లాడుతూ న్యాయస్థానాలలో మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తానని ఆమె తెలిపారు.సింగిల్ కోర్టుగా ఉన్నహుజూర్ నగర్ ను 6 కోర్టుల హుజూర్ నగర్ గా మార్చిన ఘనత బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాంరెడ్డి కే దక్కిందన్నారు. న్యాయమూర్తులు,న్యాయవాదులు తమ తమ వృత్తులలో పనిచేసి మానసికంగా అలసిపోతుంటారని అలాగే మానసిక ఒత్తిడికి గురువుతారని అందువల్ల మానసిక శారీరక ఉల్లాసానికి న్యాయ స్థానాల ప్రాంగణంలో ఇండోర్ ఆటలు ఆడటానికి క్రీడా స్థలి ని ఏర్పాటు చేసుకోవాలని ఆమె న్యాయవాదులకు సూచించారు. న్యాయమూర్తిగా తను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో పనిచేశానని తనకు తన వృత్తి తృప్తిని కలిగించిందన్నారు. అంతకు ముందు ఆమెను న్యాయవాదులు గజమాల,శాలువా బొకే లతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆమె కోర్టును కూలంకుశంగా పరిశీలించారు రామస్వామి గుట్ట వద్ద న్యాయస్థానాలకు నూతనంగా కేటాయించిన స్థలాన్ని ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, జక్కుల నాగేశ్వరరావు, నారపురాజు శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, రవికుమార్, అడిషనల్ పి పి బొబ్బకోటిరెడ్డి, ఏజీపీలు రేణుకాదేవి, సురేష్ కుమార్, పోలీస్, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 26న జులై చలో హైదరాబాద్ మహాధర్నా వెళ్తున్న సందర్భంలో వైద్యాధికారికి సమ్మె నోటీసు అందజేసిన ఉద్యోగులు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):హైదరాబాద్ కమీషనర్ కార్యాలయంలో జూలై 26న నిర్వహించనున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ 4వ తరగతి ఉద్యోగుల మహాధర్నాను జయప్రదం చేయాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భారతి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కు డాక్టర్.రవిశంకర్ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.జూలై 26 శనివారం రోజున జరిగే ఎన్ హెచ్ ఎం 4వ తరగతి సిబ్బంది ఉద్యోగులంతా ఉదయం 11 గంటలకు హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ 4 వ తరగతి ఉద్యోగులంతా పాల్గొని జయప్రదం చేయాలని జగిత్యాల జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ , రాధిక మరియు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం తయారీ లో 3 కేసు లలో 16 మంది పై కేసు నమోదు 11 మందిని అరెస్ట్ చేసి జైల్ రిమాండ్ కి తరలింపు.

870 లీటర్ల స్పిరిట్,100 కాటన్ల ఎంసీ విస్కీ పేరున నకిలీ మద్యం,హీల్స్, లేబుల్స్ క్యాప్స్,ట్రాక్టర్,ట్రాలీ వెర్నాకార్,స్కూటీ స్వాధీనం మేళ్లచెరువు శివ పార్వతి వైన్స్ 2సీజ్

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం నందు ఎస్ హెచ్ ఓ నాగార్జున రెడ్డి శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేళ్లచెర్వు మండలం రామ పురం గ్రామానికి చెందిన నకిలీ మద్యం కేసు లో విచారణ లో భాగంగా రామాపురం లో పలు ప్రదేశాల లో దాడులు నిర్వహించడం జరిగిందని ఇందులో రామాపురం,దొండపాడు కు చెందిన పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా రంగిశెట్టి సైదేశ్వర్ రావు అను వ్యక్తి ఇంటి నుండి 6 కాటన్ల నకిలీ మద్యం ను స్వాధీనం చేసుకోవడమైనదన్నారు.అతని స్నేహితుడైన ప్రవీణ్ మరియు నరేష్ ల వద్ద నుండి 30 లీటర్ల స్పిరిట్ ను స్వాధీనం చేసుకోవడమైనది అనంతరం వారిని విచారించి డీలర్ కొట్టే నరసింహారావు అను వ్యక్తి తన బంధువుల పొలంలో పాతి పెట్టారన్న సమాచారం మేరకు అక్కడ తవ్వి తీయగా 50 కాటన్ల మద్యం ను స్వాధీనం చేసుకోవడమైనదన్నారు అతనికి సహకరించిన నాగ సైదేశ్వర్ రావు, వీరభద్రం,గురువయ్య లను అరెస్టు చేయడమైనదని ఈ కేసు లో 9 మంది పై కేసు నమోదు చేసి 7 గురి ని రిమాండ్ కు తరలించడమైనదని హుజూర్ నగర్ ఎస్ హెచ్ ఓ నాగార్జున రెడ్డి తెలిపారు ఇప్పటి వరకు ఈ నకిలీ మద్యం కేసు లో 3 కేసు లలో 16 మంది పై కేసు నమోదు చేయడం జరిగిందని వీరిలో 11 మంది ని అరెస్ట్ చేసి జైల్ రిమాండ్ కి తరలించమన్నారు. 3 కేసుల్లో కలిపి 870 లీటర్ల స్పిరిట్ ను,100 కాటన్ల ఎంసీ విస్కీ పేరున నకిలీ మద్యం ను,హీల్స్,లేబుల్స్,కాప్స్ తో పాటు ట్రాక్టర్ మరియు ట్రాలీ వెర్నా కార,స్కూటీ ని స్వాధీనం స్వాధీనం చేసుకున్నామన్నారు.ప్రధాన నిందితుడు తోట శివ శంకర్ కోర్ట్ లో లొంగి పోవడం జరిగింది.అతని ని రిమాండ్ కు తరలించడమైనది.ఇతను మెల్ల చెర్వు లోని శివ పార్వతి వైన్స్ 2 నందు నౌకర్ నామా గా పని చేస్తున్నందున అట్టి షాప్ ను కూడా సస్పెండ్ చేయడం తో పాటు మూసి వేసి సీల్ చేశామన్నారు.ఇట్టి దాడుల లో ఎస్సైలుజగన్ మోహన్ రెడ్డి,వెన్నెల లతో పాటు డీటీఎఫ్ సీఐ స్టీవెన్సన్ రామకృష్ణ ఎస్సై మరియు సిబ్బంది రుక్మ రెడ్డి ధనుంజయ్,నరేష్,నాగరాజు,రవి,మధు,నాగయ్య,గోపి రెడ్డి,బాలు,ప్రవీణ్ పాల్గొన్నారు






# జూలై 26 న ఎన్ హెచ్ ఎం నాలుగవ తరగతి ఉద్యోగులు మహాధర్నా

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):హైదరాబాద్ కమీషనర్ కార్యాలయంలో జూలై 26న నిర్వహించనున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ నాలుగవ తరగతి ఉద్యోగుల మహాధర్నాను జయప్రదం చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఎన్ హెచ్ ఎం నాలుగో తరగతి ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 26



శనివారం రోజున జరిగే ఎన్ హెచ్ ఎం నాలుగో తరగతి సిబ్బంది ఉద్యోగులంతా ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల పని చేస్తున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ నాలుగవ తరగతి ఉద్యోగులంతా పాల్గొని జయప్రదం చేయాలని రామ రాజేష్ ఖన్నా ఉద్యోగులకు పిలుపు నిచ్చారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-పిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్

ప్రజా గొంతుక/వరంగల్ జిల్లా/ప్రతినిధి(గ్యాదే నవీన్):సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ కోరారు. 14 వ డివిజన్ ఏనుమాముల గ్రామంలో విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.చిన్న పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని. రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలి. లోతట్టు ప్రాంతాలు,



శిథిలావస్థ ఇళ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకుగానీ, పునరా వాస కేంద్రాలకుగానీ అధికారులు తరలించి వారికి భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ళ నుండి బయటకు రావొద్దు. సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.



# ఘనంగా ప్రారంభమైన పురపాకల సంఘ ఆఫీస్

ప్రజా గొంతుకు న్యూస్/ఆలేరు ప్రతినిధి/ సందీప్యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో ఈరోజు పురపాకల సంఘం మూడవ నాలుగో అవార్డుల ఆఫీస్ ను ఘనంగా ఆలేరు మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా ఓపెన్ చేయడం జరిగింది మూడవ వార్డు ఇంచార్జ్ గా బాబు గారిని మరియు నాలుగవ వార్డు ఇంచార్జ్ గా అనిత మేడం ఇందులో భాగంగా ఆలేర్ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్ కల్వకుంట్ల లోకేష్ కాసుల భాస్కర్ బీజని భాస్కర్ జూకంటి సంపత్ మెరుగు శ్రీధర్ సంపత్ ఆలేటి పండు చింతకింది పాండు రేణుక వేణుగోపాల్ దూడల రాజేష్ పూర్ణచందర్ వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం26 జూలై 2025




## ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు

ప్రజాగొంతుక (పాపన్నపేట, జులై 25) వనమహోత్సవంలో భాగంగా పాపన్నపేట మండల పరిధిలోని కొడపాకలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు ఈత మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజలకు కల్తీ లేకుండా స్వచ్ఛమైన కల్లును అందించాలంటే కల్లు గీత కార్మికులు ఈత మొక్కలు నాటడం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ మాన్ సింగ్, కానిస్టేబుళ్లు వెంకటేశం, నరేష్, వేణు, సురేష్ తో పాటు కళ్ళు గీత కార్మికులు సంతోష్ గౌడ్, విఠల్ గౌడ్, సాయాగౌడ్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యలను అరికట్టాలి





ప్రజాగొంతుక (పాపన్నపేట,జులై 25)నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. మిషన్ పరివర్తనలో భాగంగా పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్ బృందం సభ్యులు బహుమతిని సాధించారని ప్రిన్సిపల్ నర్సింలు తెలిపారు. కమ్యూనిటీ అధ్యాపకురాలు ఫిర్ దౌస్ శుక్రవారం బృందం సభ్యులకు బహుమతిని అందజేశారు. ఈసందర్బంగా మాదక ద్రవ్యల ను అరికట్టాలని,విద్యార్థులు చైతన్య వంతంగా ఉండాలని ఆమె సూచించారు .



## అంజన్న సన్నిధిలో ఘనంగా ప్రారంభం అయిన శ్రావణ సప్తహ ఉత్సవాలు

ప్రజా గొంతుక /మల్యాల పవిత్రమైన శ్రావణమాసమును పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో మొదటి రోజు శ్రావణ సప్తహ ఉత్సములు ఘనంగా ప్రారంబించారు. అలాగే కొండల్ రాయినీ గుట్ట పై అభిషేక అనంతరం ప్రణవ ధ్వజం ఆవిష్కరించబడునని ఆలయ ఈ. ఓ శ్రీకాంత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అప్స స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

## విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు సేవా గుణం అల మార్చుకోవాలి

## టిపిఎస్ రాష్ట్ర మీడియా వింగ్ ఉపాధ్యక్షుడు భూస రమేష్ యాదవ్



ప్రజా గొంతుక :సికింద్రాబాద్ జులై 25 శుక్రవారం రోజున కవాడిగూడ డివిజన్ పరిధిలో దోమలగూడ భారత స్కాట్ అండ్ గైడ్ పాఠశాలలో అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి అధ్యక్షతన విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు ఉద్యోగ సంఘం మీడియా వింగ్ ఉపాధ్యక్షుడు తెలంగాణ జర్నలిస్టు సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ పాల్గొనడం జరిగినది కార్యక్రమంలో భాగంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు సేవాగుణం అలమరుచుకోవాలని విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా మొబైల్ ఫోన్కు బానిసలై చాలామంది విద్యార్థులు తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారు అని వీలైనంతవరకు మొబైల్ ఫోన్ కు దూరంగా ఉండాలని చెడు వ్యసనాల బారిన పడకుండా చదువుకున్న పాఠశాల పేరు చదువు చెప్పిన గురువుల పేరు నిలబెట్టాలని తల్లిదండ్రులను గౌరవించాలని పదవ తరగతిలో మంచి ర్యాంకు సాధిస్తే తమకు బిస్మిట్ గా నిలిచి ఎన్నో ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని మునుముందు మీరు మంచి ఐఏఎస్ ఐపీఎస్ లాంటి మంచి ఉన్నత స్థాయిలో ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న అప్స స్వచ్ఛంద సేవ సంస్థ సేవలు అభినందనీయం అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ అప్స లాంటి స్వచ్ఛంద సంస్థలు ప్రతి సంవత్సరం వివిధ దాతల ద్వారా నోటు పుస్తకాలు అందించడం వివిధ అంశాల ద్వారా విద్యార్థులకు అవగాహన కలిగించడం ఎంతో అభినందనీయం అన్నారు, అప్స స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని తమ సంపాదించిన దానిలో కొంత పేదవారికి అందించాలని నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. అనంతరం పీజీ కాలేజ్ సికింద్రాబాద్ విద్యార్థులు డానియల్ సామ్య విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ గురించి పదవ తరగతి తర్వాత ఎలాంటి కోర్సులు తీసుకుంటే ఎలాంటి ఉద్యోగాలు వస్తాయి అనే అవగాహన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుమార్ అప్స సామాజిక కార్యకర్తలు శ్రావణి లావణ్య పీజీ కాలేజ్ ఆఫ్ సోషల్ వర్క్ విద్యార్థులు గని పటేల్ గణేష్ పాల్గొన్నారు.


# బ్యాంకులను మరియు గోల్డ్ షాపులను సందర్శించి పలు సూచనలను చేసిన సీఐ చరమంద రాజు



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ పట్టణంలోని బ్యాంక్ లు మరియు బంగారు షాపులను సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం హుజూర్ నగర్ సర్కిల్ సీఐ చరమందరాజు సందర్శించి బ్యాంక్ మేనేజర్ లకు మరియు బంగారు షాప్ యజమానులకు పలు సూచనలు చేశారు. బ్యాంక్ నందు స్ట్రాంగ్ రూమ్ లో ఉన్న లాకర్లలను ఎప్పటికపుడు తనిఖీ చేసుకోవాలి బ్యాంక్ మరియు బంగారు షాప్ లలో అలారం వచ్చే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.బ్యాంక్ మరియు గోల్డ్ షాప్ లలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు లోపల పూర్తిగా మరియు బయట వైపు రోడ్డు కూడా కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి బ్యాంక్ మరియు ప్రతి గోల్డ్ షాపు వారు గ్రిల్స్ ఏర్పాటు చేసుకోవాలి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి బంగారం కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని మరియు వారి యొక్క వివరాలు తెలుసుకోవాలి ఒకవేళ అనుమానాస్పదంగా అనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలనిబ్యాంక్ వారికి మరియు గోల్డ్ షాప్ వారికి సూచనలు చేశారు

## చేనేత కార్మికులకు నేతన్న భరోసా మరియు లక్ష రుణమాఫీ పథకాలను షరతులు లేకుండా అమలు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్భారతదేశంలో చేనేత వృత్తిని ప్రధానంగా అనుసరించి కులం పద్మశాలి గతంలో భారత ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభంగా నిలిచాయి ఇక్షాకుల కాలంలోనే భారతీయ వస్త్రాలు యూరప్ కు ఎగుమతి అయ్యాయి విదేశీ మార్గద్రవ్యాన్ని అర్జించాయి అయితే యాంత్రికరణ పవర్ లొమ్లు పోటీ ముడిపార్ధాల ధరలు పెరుగుదల మౌనిక సదుపాయాల కొరత మరియు సాంకేతిక అనుసరణ లోపం వల్ల చేనేత రంగం ప్రస్తుతం తీవ్ర సవాలను ఎదుర్కొంటుంది గ్రామీణ జనాభాలో 12 శాతం చేనేత పై ఆధారపడినప్పటికీ ఈ రంగం తగిన దృష్టిని పొందలేదు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా సంవత్సరానికి రూ.24,000 ఆర్థిక సహాయం మరియు లక్ష రుణమాఫీ పథకాలు చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించే గొప్ప చొరవలు, అయితే ఈ పథకాలను జియో ట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి ఎలాంటి షరతులు లేకుండా వెంటనే అమలు చేయాలని వినమ్రంగా కోరుతున్నాము.సామాజిక అసమానతలు:లి చేనేత కార్మికులు వెనుకబడిన మరియు షెడ్యూల్ కులాల నుండి వస్తూ ఆర్థిక అసమానతలు ఎదుర్కొంటున్నారు చేనేత రంగం భారతదేశ సాంస్కృతిక వారసత్వంతో పాటు ఆర్థిక వ్యవస్థకు కీలకమైనది నేతన్న భరోసా మరియు లక్ష రుణమాఫీ పథకాలను షర్తులు లేకుండా జియో ట్యాగ్ కలిగిన అందరూ చేనేత కార్మికులకు అందించి పైన పేర్కొన్న చర్యలను చేపట్టడం ద్వారా ఈ సంప్రదాయకలను పరిరక్షించి కార్మికుల జీవనోపాధిని మెరుగుపరచాలని కోరుచున్నాము. ఈ చర్యలు చేనేత రంగాన్ని బలోపేతం చేసి న్యాయమైన సరఫరా గొలుసు స్థాపనకు దోహదపడతాయి ఈ విషయాలలో వెంటనే చర్యలు చేపట్టి చేనేత కార్మికులకు న్యాయం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వినమ్రంగ కోరుతున్నాము



## మల్యాలలో నూతన రేషన్ కార్డ్ పంపిణీ



ప్రజా గొంతుక/మల్యాల,మల్యాల మండల కేంద్రంలో మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 1184 మందికి పంపిణీ చేశారు.అలాగే ఆరు షాది ముబారక్ మరియు సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల నుంచి ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు. కానీ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేశామన్నారు. గత10 సంవత్సరాలలో ఏనాడు ఒక్క పేదోడికి ఇల్లు మంజూరు చేయలేదు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను తప్ప, తాలు పేరుతో 40 కిలోల బస్తాకు నాలుగు నుంచి ఐదు కిలోలు కటింగ్ పెట్టి రైతులను ఇబ్బందుల పాలు చేశారన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంచడం జరిగింది.మహిళా సోదరిమనులకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గృహ జ్యోతి ఉచిత కరెంటు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు,అభివృద్ధి చేశామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారు. అయినప్పటికీ ప్రజల ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకంలో కానీ అభివృద్ధిలో కానీ ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, సింగల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగారెడ్డి, చంద్రశేఖర్, పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి, దారం ఆది రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, వెల్మ లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు కొలకాని మారుతి, కనకట్ల జలంధర్, సం



